# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 21, జూన్ 2023 16 పేజీలు




2లో...

## కార్పొరేట్‌కు ధీటుగా నాణ్యమైన విద్య

-అన్ని సౌకర్యాలతో విద్యా విధానాన్ని మార్చిన మన బస్తీ మన బడి

-మన బస్తీ మన బడి పథకం ద్వారా రూ.5.65 కోట్లతో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్




## నయామే.. నయం

### మా సారు సామంతరాజు

- కప్పం కట్టకపోతే ఏదైనా కలయాపనే
- ప్రభుత్వ పనుల్లోనూ ఫిక్స్‌డ్ కమీషన్
- సీతారామను సైతం ఆపి చరిత్రకెక్కిన ఘనుడు
- కారు పార్టీకి కళంకంగా మారిన కబ్జాలు
- షాడో పాపంలో పాలు పంచుకుంటున్న ఖాకీలు

ఆ ప్రాంతానికి ఆయనో సామంతరాజు.. అది ప్రభుత్వ పథకమైనా.. ప్రైవేట్ వ్యవహారమైనా ఆయన కనుసైగ లేనిదే కదలదు. సారు కన్నేస్తే కబ్జా.. అడుగేస్తే ఆక్రమం... వెరసి నయామే నయం అన్న రీతిలో మన నేత ఇల్లందు ఏజెన్సీని ఏడిపించుకు తింటున్నాడు. భార్య పదవిని కూడా తన ఖాతాలో వేసుకొని కారు పార్టీకి కంట్లో నలకగా మారిపోయాడు. యావత్ తెలంగాణ రాష్ట్రంలో ముందు ఊడిపోయే పదవి తనదేనని తెలిసి దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకుంటున్నాడు. ప్రైవేట్ సైన్యంతో తిరిగి తన పెత్తనం సాగేలా కారుపైనా కాలు దువ్వుతూ సొంత కుంపటికి సైతం సిద్ధమైపోయాడు.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

2 లో..



నేడు పొంగులేటితో రేవంత్‌రెడ్డి

## భేటీ

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో నేడు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో భేటీ కానున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి ఆయనను అధికారికంగా ఆహ్వానిం చనున్నారు. ఈ సమావేశానికి పొంగులేటి ముఖ్య అనుచరులకు ఆహ్వానం అందింది. కాగా ఈ నెల 25న పొంగులేటి ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు.

డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ

## సస్పెన్షన్

దశాబ్ది ఉత్సవాలలో వైద్య సిబ్బంది నుంచి డబ్బులు వసూలు

విచారణ అనంతరం సస్పెన్షన్ వేటు వేసిన డీహెచ్ గడల శ్రీనివాస్

ఖమ్మం, జూన్ 20, ప్రభాతవార్త:

డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ రాంబాబు సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. దశాబ్ది ఉత్సవాల లో భాగంగా వైరా నియోజకవర్గంకు ఇంచార్జిగా వ్యవహరించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ రాంబాబు పలు మండలాలకు చెందిన వైద్య సిబ్బంది నుండి డబ్బులు వసూల్లు చేశారన్న అభి యోగం రావడంతో అతనిపై విచారణ చేపట్టారు. తమ వద్ద నుంచి డబ్బులు వసూలు చేసింది నిజమేనని బాధితులు తెలపడంతో విచారణ అనంతరం డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ బి. మాలతి నివేధిక ఆధారంగా డిహెచ్ గడల శ్రీనవా సరావు తక్షన చర్యలు చేపట్టి డాక్టర్ రాంబాబును సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.




# నయీమే నయం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎర్రబస్సు ఎక్కడం తప్ప కార్లలో కాలు కూడా పెట్టని ఎర్రజెండా నేత ఏలికలో ప్రశాంతంగా గడిపిన నేల అది. భూములు పంచడం తప్ప కబ్జా అంటే తెలియని పార్టీల నీడలో భద్రంగా బతుకులు వెళ్ళదీసుకున్న గడ్డ అది. తర్వాత పరిస్థితులు మారిపోయాయి. ఇల్లందు ఏజెన్సీలో గత 15 ఏళ్ళలో జరుగుతున్న పరిస్థితులను గమనిస్తే ఇక్కడ ప్రజలు ఎన్నుకున్న నేత కన్నా షాడో వేధింపులే ఎక్కువైపోతూ వస్తున్నాయి.గతంలో ఇద్దరు ప్రజాప్రతినిధుల భార్యలు కమీషన్ల పేరుతో అందరినీ కాల్చుకు తినగా ఇప్పుడు అది తిరగబడింది. ఒక విద్యావంతురాలైన ప్రజాప్రతినిధిని ఎన్నుకున్నామన్న ప్రజల సంతోషం మూన్నాళ్ళ ముచ్చటగానే మారగా గత మూడు దశాబ్దాలలో ఎదుర్కోనన్ని వేధింపులు ఇప్పుడు ఎన్నుకున్న వారే భరించాల్సిన దుస్థితి ఏర్పడింది. షాడో ప్రజాప్రతినిధిగా ఇప్పటికే ఆ ప్రాంతానికి సామంతరాజులా మారిన సదరు నేత ఆగడాలు నానాటికి శృతి మించిపోతున్న ఎన్నికల వేళ తలనొప్పి ఎందుకన్నట్లు అధికార పార్టీ అన్నీ గమనిస్తూనే మౌనంగా ఉండిపోయింది. ఇదేదో తన గొప్పతనంగా భావించిన సదరు నేత నయీమ్ అన్నయ్యగా మారిపోయాడు. పేదా సాదా నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల వరకు ఎవరినీ వదలను అన్నట్లుగా అక్రమాలకు ఆదిపురుషుడుగా మారిపోయాడు. కమీషన్లు, కబ్జాలపై ఎదురు తిరిగిన వారిపై ఖాకీలను ఉసిగొలుపుతూ కారు పార్టీకి తీవ్ర కళంకంగా మారిపోయాడు. అయితే సదరు నేత కనుసన్నల్లో పావులుగా మారి సామాన్యుల నుండి కాంట్రాక్టర్ల వరకు కేసులు కడుతున్నా అధికార పార్టీ చోద్యం చూస్తుండటం ఆ పార్టీకి శాపంగా మారబోతోంది. కాంట్రాక్ట్ పనుల్లో అడిగిన కమీషన్‌లు ఇవ్వని కాంట్రాక్టర్లను నేరుగా అధికారులే రంగంలోకి దిగి వేధిస్తుండటం ఇల్లందు ప్రాంతంలో నెలకొన్న అరాచకానికి అద్దం పడుతోంది. చివరకు సామాన్య ప్రజానీకానికి ఆసరాగా నిలిచే వ్యక్తిగత పథకాల్లోనూ సదరు నేత కక్కుర్తిపై ప్రజలు బాహాటంగానే దుమ్మెత్తి పోస్తున్నారు. ఇవి చాలవన్నట్లు మామా అల్లుళ్ళ కబ్జాలతో ఇటు ప్రభుత్వ, అటు ప్రైవేట్ భూములకు రక్షణ లేకుండా పోయింది. కబ్జాలను వ్యతిరేకించిన వారిపై నయీమ్ ముఠా తరహాలో దాడులకు దిగిన సంఘటనలు అధారాలతో సహా అధిష్టానానికి చేరాయి. ఇల్లందు ప్రాంతంలో ఆగకుండా కొత్తగూడెం వరకు ఈ కబ్జాలు విస్తరిస్తుండటం ఏజెన్సీలో చేయి దాటిపోయిన పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రధానంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్ట్ పనుల్లోనూ తను అడిగిన వాటా అందలేదని పనులు అడ్డుకున్న పాపాన్ని కూడా మూటగట్టుకున్నట్లు ఆరోపణలున్నాయి. మరో వైపు సీతారామ ప్రాజెక్ట్ భూసేకరణలో భాగంగా ఒక చోట స్మశాన భూమి కూడా పోగా ఆ భూమిని కూడా ఒక రైతుకు చెందినదిగా రికార్డులు సృష్టించి ఓ రెవెన్యూ అధికారితో కలిసి భారీ స్థాయిలో పరిహారం పొందినట్లు ఆరోపణలున్నాయి. కాగా ఇప్పటికే తన దందాల ద్వారా భారీగా వెనుకేసుకున్న పాపపు సొమ్ముతో పార్టీలతో సంబంధం లేకుండా ప్రైవేట్ సైన్యంతో పాగా వేయడానికి చేస్తున్న ప్రయత్నాలు అధికార పార్టీకి సైతం ఇబ్బందిగా మారబోతున్నాయి.




## నేడు భద్రాద్రిలో ఆధ్యాత్మిక శోభ

**-దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రామాలయం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్సవాలు**

**-నేడు సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయంగా మారనున్న రామాలయం**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన బుధవారం నాడు జిల్లా స్థాయిలో ప్రత్యేక గుర్తింపు కలిగే విధంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉత్తర్వుల ప్రకారం నేడు ఉదయం నుండి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల ముగింపువేడుకలు నిర్వహించనున్నట్లు దేవస్థానంలోని చిత్రకూట మండపం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. నేటి ఉదయం 5.30నిమిషాల నుండి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని, మూలవరులను ప్రత్యేక పూలతో అలంకరించి ప్రచార రథం ద్వారా నగరసంకీర్తన, ఆలయంలో వేదపారాయణం, సువర్ణపుష్పార్చన, కళ్యాణంలో సంకల్పం, పుష్యమి నక్షత్రం సందర్భంగా పట్టాభిషేకం, సుదర్శనహోమం, విష్ణుసహస్ర నామ పారాయణం జరుగుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా భక్తరామదాసు విగ్రహం వద్ద పూలఅలంకరణ వేదపారాయణం జరుగుతుంది. యాగశాలలో సుదర్శన హోమం నిర్వహిస్తారు. అదేవిధంగా సాయంత్రం వైకుంఠ ఏకాదశి ద్వారం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, రాష్ట్ర శ్రేయస్సు, అభ్యుదయం కోరుకుంటూ ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ముగింపు ఉత్సవాలు ఎంతో ప్రాముఖ్యత కలిగిన దైవ ప్రాంగణంలో దశాబ్ది ఉత్సవాలు జరగడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారికి ప్రసాదంగా బెల్లంపొంగలి, పులిహోరాను అందజేస్తారు. అలాగే చిరుధాన్యాలతో ప్రసాదాన్ని కూడా వితరణ చేస్తారని ఈవో తెలియజేశారు.

# కార్పొరేట్‌కు ధీటుగా నాణ్యమైన విద్య

**-అన్ని సౌకర్యలతో విద్యా విధానాన్ని మార్చిన మన బస్తీ మన బడి**

**-సాంకేతికతను వినియోగించుకుని ప్రతి పాఠశాలలో డిజిటల్ విద్యా విధానంను అమలు చేస్తున్నాం**

**-ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు పంపిణీ**

**-ప్రభుత్వ పాఠశాలలో మూడు రోజులు రాగి జావ, మూడు రోజులు బాయిల్డ్ ఎగ్ విధానం ప్రారంభం**

**-మన బస్తీ మన బడి పథకం ద్వారా రూ.5.65 కోట్లతో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పువ్వాడ**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఒకప్పుడు సర్కార్ బడులంటే శిథిలమైన భవనాలు.. పెచ్చులు రాలే పైకప్పులు.. తరగతి గదుల్లో పగిలిపోయిన గచ్చులు.. తలుపులు లేని మరుగుదొడ్లే అందరికీ కనిపించేవి. అలాంటి పాఠశాలలు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మన ఊరు మన బడితో పాఠశాలల్లో అన్ని వసతులు సమకూరుతున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని పలు పాఠశాలల్లో మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి పథకం ద్వారా మొత్తం రూ.5.65 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి పువ్వాడ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఖమ్మం నియోజక వర్గం రఘునాథపాలెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు రూ.2.30కోట్లతో చేపట్టనున్న అదనపు తరగతి గదులు, ల్యాబొరేటరీ పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఖమ్మం నగరం పాండురంగాపురంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.62.92 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఖమ్మం నగరం రోటరీ నగర్‌లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన బస్తీ మన బడి పథకం ద్వారా రూ.72.66 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఖమ్మం నగరం నయా బజార్‌లోని ప్రాథమిక పాఠశాలలో రూ.39.32 లక్షలు, ఉన్నత పాఠశాలలో రూ.55.61 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఖమ్మం నగరం ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో రూ.1.05కోట్లతో నిర్మించిన నూతన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌ను ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం పాఠశాలలో వారం రోజుల్లో మూడు రోజులు రాగి జావ, మూడు రోజులు బాయిల్డ్ ఎగ్ అమలు చేస్తున్న కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి, అభ్యసనను ప్రభావితం చేసే అంశాల్లో ముఖ్యమైనది విద్య మాత్రమే అని, అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు నాణ్యమైన విద్యను కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నేడు అందిస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు, పాఠశాల భవనాలు, తరగతి గదులు ఆకర్షణీయంగా ఉంటే విద్యార్థులు ఇష్టపడుతారని, ఇలా అన్ని సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచుతాయన్నారు. కనీస సదుపాయాలు అయిన వాటర్ ట్యాంక్, మరుగుదొడ్లు, విద్యార్థులు కూర్చునేందుకు బల్లలు, ప్రతి తరగతి గదిలో ఫ్యాన్లు, ఫర్నిచర్ సమకూరాయని, శిథిలావస్థలో ఉండే పాఠశాల ఇప్పుడు కార్పొరేట్ స్థాయికి చేరుకున్నయన్నారు. మన ఊరు మన బడికి ఎంపికైన పాఠశాలల్లో ఇప్పటికే విద్యార్థులు కూర్చునేందుకు బల్లలు, విద్యుదీకరణ డ్యూయల్ డెస్క్ బెంచీలు, డిజిటల్ స్మార్ట్ క్లాస్ పరికరాలు, గ్రీన్ చాక్‌పీస్ బోర్డులు, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, ఫర్నిచర్ అందుబాటులోకి వచ్చాయన్నారు. దీంతో తెలంగానలో సర్కారు బడుల స్థితిగతులే మారనున్నాయని, ప్రభుత్వ విద్యను ఉన్నత శిఖరాల వైపు ముఖ్యమంత్రి కేసీఆర్ నడిపిస్తున్నారని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తొలివిడత మన ఊరు మన బడి, మన బస్తీ మన బడికి 426 ప్రభుత్వ పాఠశాలలు ఎంపికయ్యాయని, ఆయా పాఠవాలలో 100 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. రాష్ట్ర సర్కార్ పనులకు కోట్ల రూపాయలు నిధులు వెచ్చించిందని, ప్రతి పాఠశాలలో 12 రకాల పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మన ఊరు మన బడి పనులు పూర్తి చేయడంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. ఆ తర్వాతి స్థానంలో మిగిలిన జిల్లాలు ఉన్నాయి. అధికారులు పనులకు సంబంధించిన అంచనాలను వేగంగా రూపొందించి చకచకా పనులు పూర్తి చేశారు. గతంలో లాగా విద్యాసంవత్సరం మధ్యలో పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా ఈ సంవత్సరం నుండి పాఠశాల ప్రారంభంలోనే అన్ని పాఠశాలలో అన్ని తరగ తుల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నమని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఆయా పనులను సమర్ధవంతంగా నిర్వర్తించిన జిల్లా కలెక్టరన వీపీ గౌతమ్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డీఈఓ సోమశేఖర్ శర్మ, అధికారులు, సిబ్బందిని మంత్రి పువ్వాడ అభినందించారు.

## విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలి

**-ఏపీవో డేవిడ్‌రాజ్**



బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
విద్యార్థులు బాగా చదువుకున్న తల్లిదండ్రులకు, పాఠశాల గురువులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఐటిడిఏ ఏపీవో, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ టీడబ్ల్యూఏహెచ్ఎస్ ఉప్పుసాక పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని బడిబాట కార్యక్రమంలో భాగంగా జరిగే విద్యాదినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ భద్రాచలం డేవిడ్‌రాజ్, పీఎంఆర్ఎసీ ఏసీఎంవో టీ.రమణయ్య ముఖ్యఅతిదులుగా హాజరయ్యారు. పాఠశాలలో పతాకావిష్కరణ చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఏ.కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్ని రకాల సౌకర్యాలతో ప్రభుత్వ విద్య

## రాగిజావ పంపిణీ ప్రారంభించిన ఎంపిపి

*అశ్వారావుపేట రూరల్, జూన్ 20 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో కృషిచేస్తూ నేడు కార్పొరేట్ ధీటుగా సౌకర్యాలు అందజేస్తున్నారని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రం అశ్వారావుపేటలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలతో పాటు మండలంలోని పలు పాఠశాలల్లో విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం పాఠశాలల సిబ్బంది, విద్యార్థులతో విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని బిసి బాలుర గురుకుల పాఠశాల, సిపిఎస్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పేరాయిగూడెం



సిపిఎస్ పాఠశాల, బిసి బాలికల పాఠశాల, మైనార్టీ గురుకుల కళాశాల, పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో ఎంపిపి పాల్గొన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన రాగిజావ పంపిణీని ఎంపిపి ప్రారంభించారు. అదే విధంగా తరగతి గదుల్లో డిజిటల్ టివిలను ప్రారంభించారు. విద్యార్థులకు యూనిఫామ్‌లు, నోట్ పుస్తకాలు, ఇతర సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఎన్నో మార్పులు చేసుకుంటూ అన్ని రకాల సదుపాయాలు, సౌకర్యాలు ఏర్పాటు చేసిందని అన్నారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్‌లు ఇవ్వడంతో పాటు మద్యాహ్నభోజనం సన్నబియ్యంతో అందజేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా మంచి బోధనా సిబ్బంది నాణ్యమైన విద్యను అందజేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్‌లు అట్టం రమ్య, నార్లపాటి సుమతి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ నాయకులు యుఎస్ ప్రకాషరావు, సత్యవరపు సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.




## నేడు కెమిలాయిడ్స్‌లో యోగా దినత్సవ వేడుక

*అశ్వారావుపేట రూరల్, జూన్ 20 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల కెమిలాయిడ్స్ క్వార్టర్స్‌లో నేడు(బుధవారం) యోగా దినోత్సవ వేడుక నిర్వహించనున్నట్లు యాజమాన్యం ఓ ప్రకటనలో పేర్కొంది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాతో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం జరుగుతుందని ఉదయం 7గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని కోరారు.

## ఇంటర్ స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి సత్కారం

*చింతకాని, జూన్ 20, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో ఉన్నటువంటి కేజీబీవీ కస్తూరిబా బాలికల పాఠశాలలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన, పొనుగోటి శ్రీనిత్యకు జడ్పీటీసీ తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ గురజాల హన్మంతరావు, సర్పంచ్ ఝాన్సీల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.... పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చుననే దానికి మన శ్రీనిత్య నిదర్శనమన్నారు. శ్రీనిత్య లాగానే ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని, చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయురాళ్ళకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థులకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం ద్వారా అందించే దస్తులను పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్వో కాంతకుమారి, సిబ్బంది తలారి మంజుల, కాంచన, మౌనిక, కళావతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్స్ టీమ్

### ఏడిఏ శ్రీనివాసరావు, ఏవో తారాదేవి

*కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో విత్తన దుకాణాలను వ్యవసాయ శాఖ, టాస్క్‌ఫోర్స్ టీమ్ మంగళవారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ముచ్చర్ల గ్రామంలోని విత్తన దుకాణాలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు, వ్యవసాయ శాఖాధికారుల ఆధ్వర్యంలో విత్తన ఫ్యాకెట్, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అనుమతి లేని విత్తనాలను విక్రయించవద్దని, లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని కోరారు. రైతు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రశీదును విధిగా పొందాలన్నారు.విత్తనాలను ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.విత్తనాల ఫ్యాకెట్ వివరాలు, ధరలు, స్టాక్, విక్రయ వివరాలను ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డులపై నమోదు చేయాలన్నారు.ఈ ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరావు, కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారాదేవి, ముచ్చర్ల వ్యవసాయ విస్తరణాధికారి జి.ఉష, టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.రామకృష్ణ, ఎస్ఐ బి.దీప్ల, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కే.వెంకటేశ్వర్లు, ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేసేందుకు తెలంగాణ సర్కార్ కుట్ర

*కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*

తెలంగాణ సర్కార్ సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీసీలను మోసం చేసేందుకు కుట్రలు పన్నుతుందని కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య ఆరోపించారు.కామేపల్లి మండలం పండితాపురంలో మంగళవారం నిర్వహించిన బీసీ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.బీసీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం (రుణ సుదపాయం కల్పన) వట్టి బూటకమన్నారు.రానున్న ఎన్నికల్లో మోసగించి లబ్దిపొందేందుకే చేస్తున్న ప్రయత్నాలు, మాయమాటలకు లోను కావొద్దన్నారు. ప్రభుత్వ స్వార్ధపూరిత రాజకీయాలను ముక్తకంఠంతో తిప్పి కొట్టాలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించి అధికారంలోకి తీసుకొచ్చి సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. సుపరిపాలన,ప్రజా సంక్షేమం, బీసీల అభ్యున్నతి హస్తం పార్టీకే సాధ్యమన్నారు. ఈ నెల చివరిలో ఖమ్మంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపును పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సభలో ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనే సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, బీసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.కేసీఆర్ బీసీలకు చేసినంత మోసం అన్యాయం ఇప్పటివరకు మరెవరు చేయలేదన్నారు. దళిత బందు లాగానే బీసీ బందు ఇస్తానని మాయ మాటలు చెప్పి ఇప్పుడు రూ.లక్ష ఇవ్వటానికి కూడా సవాలక్ష నిబంధనలు పెట్టడం బీసీలకు పంగనామాలు పెట్టడానికేనని మండిపడ్డారు.ఒకవేళ ఇచ్చినా ఒక్క శాతం మంది బీసీలకు ఇచ్చి కేసీఆర్ ప్రజాధనంతో ప్రచారం హోరెత్తిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత 5సంవత్సరాలుగా బీసీ లోన్‌ల కోసం లక్షలాది మంది ధరఖాస్తులు పెట్టుకొని ఎదరుచూస్తున్నా... ఒక్కరి కంటే ఒక్కరికి కూడా లోన్ ఇవ్వలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు దిండిగల శబరీనాథ్,జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు - మెచ్చా

*అన్నపురెడ్డిపల్లి, జూన్ 20 , ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని అన్నదైవం ప్రాధమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 24.17 లక్షల రూపాయల వ్యయంతో పూర్తిచేసిన అభివృద్ధి పనులను స్థానిక శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం ప్రార ంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు మన బడి అనే కార్యక్రమం ద్వారా నూతన హంగులతో మౌళిక వసతులను ఏర్పాటు చేయటంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అనేక రకాల కార్యక్రమాలను రూపొందించిందని, కేజి టు పిజీ వరకు ఉచిత విద్యతో తెలంగాణా రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. కేసిఆర్ సంక్షేమ పాలనలో తెలంగాణా సుభిక్షంగా ఉందని, రాష్ట్రంలో మూడోసారి బిఆర్‌యస్ అధికారం చేపట్టటం తథ్యమన్నారు. గత విద్యా సంవత్సరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణతాశాతం తక్కువగా వచ్చిందని పలువురు యమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళగా తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖాధికారులను ఆయన ఆదేశించారు. గ్రామంలోని పలు సమస్యలను ప్రస్తావించగా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. యమ్మెల్యే వెంట బిఆర్‌యస్ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకరరావు, యంపిపి లలిత, జడ్పీటిసి లాలమ్మ, సర్పంచ్ పద్మ, తహశీల్దార్ భద్రకాళి, యంపిడిఓ అన్న పూర్ణ, మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ, యంపిటిసి కృష్ణారెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ

*కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాధమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.పిల్లలకి స్కూల్ బ్యాగ్స్, పాఠ్యపుసకాలు,నోటు పుస్తకాలను,అదే విధంగా టై, బెల్ట్, బ్యాడ్జీలను ఖమ్మం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పి.క్రిష్ణ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఎండీఎంను, స్కూల్ నిర్వహణను పరిశీలించారు.టేకులతండా గిరిజన పాఠశాల భేష్ అన్నారు.పిల్లలు విద్యాబుద్దులు నేర్చుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎసీఎంవో ఎల్.రాములు, ఎస్‌సిఆర్‌పి బాల, హెచ్ఎం ఎం.రాజా,ఉపాధ్యాయుడు సపావట్ కిషన్,ఎస్ఎంసీ చైర్మన్ స్వప్న,పంచాయతీ కార్యదర్శి ఎం.సురేష్, పాల్గొన్నారు.




# సీఎంఆర్ఎఫ్ చెక్కును సద్వినియోగం చేసుకోండి

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



*సారపాక,(ప్రభాతవార్త :* బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు మంగళవారం బి.పరమేశ్వరరావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.40వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును వారి చేతులమీదుగా బాధితుడికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్ అన్నారు. ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న అవకాశాన్ని సీఎం కల్పించారని అన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ప్రజలందరూ ప్రజలకు సూచించారు.

## జూనియర్ కళాశాలలో తెలంగాణ విద్యా దినోత్సవం



*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాలు జూన్ 2 నుండి 22 వరకు జరుగుతున్నాయి. అందులో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జీ.బీన్యా అధ్యక్షతన జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం బీన్యా మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విద్య పథకాలు గురించి వివరించారు. ఏజీఎంవో సీహెచ్.నాగేశ్వరరావు విద్యార్థులకు విద్య ఆవశ్యకత తెలంగాణ విద్యాభివృద్ధి గురించి వివరించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, సాంగ్స్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. మార్చి ఐపీఈ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంవో తెలంగాణ అధ్యాపకులు సీ.హెచ్.నాగేశ్వరరావు, ఎన్.ఎస్.కుమార్, కే.ముకుందం, పీవీవీఎస్ మూర్తి, సాహితీ నరేష్, జరీనా, భాను, శివ, ప్రసాద్, డీ.శ్రీను, రేష్మా, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని, విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్.పీ.వో జీ.శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు.

## ఎస్ఎస్‌సీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బహుమతుల అందజేత

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా మోరంపల్లి బంజర్ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాలలో గత విద్యా సంవత్సరం ఎస్ఎస్‌సీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ఐదుగురు విద్యార్థిని, విద్యార్థులు పోలపల్లి గోపి, మల్లెబోయిన నాగలక్ష్మీ, నక్కా సందీప్, బానోత్ కీర్తన, కారంపూడి సంతోష్‌లకు నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రశంసాపత్రం అందజేశారు. ఒక్కొక్కరికి రూ.2వేలు నగదు చొప్పున రూ.10వేలు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నేస్తం ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండారెడ్డి మాట్లాడుతూ .. గతంలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అంతేకాకుండా మండల స్థాయిలో వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ కాంపిటీషన్‌లు నిర్వహించి విద్యార్థులలో టాలెంట్‌ను గుర్తించి వారికి బహుమతులను అందించారు. అలాగే ఇకపై కూడా విద్యలో రాణిస్తూ పేదరికంతో ఫీజులు కట్టలేని విద్యార్థులకు మా నేస్తం ట్రస్ట్ ఎప్పుడు ముందుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ, ఉపసర్పంచ్ కే.లక్ష్మీనారాయణరెడ్డి, స్థానిక పెద్దలు కైపు సుబ్బారామిరెడ్డి, ట్రస్ట్ వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, సభ్యులు ఆవుల నాగార్జున, బి.రామకొండారెడ్డి, కే.రమేష్‌రెడ్డి, సంకా సురేష్, డీ.బాలనారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ్రు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పాఠశాల భవనాన్ని ప్రారంభోత్సవం చేసిన జడ్పీటీసీ



*సారపాక, ప్రభాతవార్త :* బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు గాంధీనగర్‌లోని మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నూతన పాఠశాల భవనాన్ని స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత హాజరై రిబ్బన్ కటింగ్ చేయగా వారితో పాటు బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, టౌన్ ప్రెసిడెంట్ చైతన్యరెడ్డి బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చుక్కపల్లి బాలాజీ, జక్కం సుబ్రహ్మణ్యం, కొనకంచి శ్రీను, గుల్‌మహ్మద్, శ్రీను, సాధిక్‌పాషా, టౌన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీకు శుభాకాంక్షలు తెలిపిన నామా యూత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజా

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :* బీఆర్ఎస్ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదంతో ఖమ్మం పార్లమెంట్ సభ్యులుగా భారీ మెజార్టీతో ఎంపీగా గెలుపొంది దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంట్ నందు ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ లోక్ సభ పక్షనేత నామా నాగేశ్వరరావుకు ఉమ్మడి ఖమ్మం నామా యూత్ అధ్యక్షులు దుద్దుకూరి రాజా శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రానికేంద్ర నుండి రావాల్సిన నిధులు, ప్రాజెక్టు విభజన హామీల అమలుపై పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పార్లమెంట్‌లో బయట ఎప్పటికప్పుడు తన గొంతుతో రాష్ట్ర ప్రజలు వాణిని వినిపిస్తూ మరో వైపు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు.

# తొలకరి పలకరించింది

**-దుమ్ముగూడెంలో కురిసిన భారీ వర్షం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* వేసవితాపాన్ని తట్టుకోలేక ఎదురుచూస్తున్న ప్రజలకు తొలకరి కోసం ఎదురుచూస్తున్న రైతులకు మంగళవారం తొలకరి పలకరించింది. దుమ్ముగూడెం మండలంలోని మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు ఏర్పడి భారీ వర్షం పడింది. రుతు పవనాల రాకతో ఈ వర్షం పడి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఇన్ని రోజులుగా వేసవితాపంతో అల్లాడుతున్న ప్రజలు వర్షం పడడంతో చల్లదనం ఏర్పడడంతో చల్లటి వాతావరణాన్ని ఆస్వాదించారు. గత 15 రోజులుగా రుతుపవనాల రాక కోసం ఎదురుచూస్తున్న రైతాంగానికి మంగళవారం కురిసిన వర్షంతో తమ వ్యవసాయ పనులను ప్రారంభించుకోవచ్చునన్న ఉత్సాహం కలిగింది. గత నాలుగు సంవత్సరాల్లో ఈ ఏడాది రుతు పవనాల రాక ఆలస్యం అయ్యింది. దీంతో వ్యవసాయ పనులు కూడా 15 రోజుల పాటు వెనక్కి వెళ్లాయని రైతులు భావిస్తున్నారు. ఏది ఏమైనా తొలకరి సందర్భంగా మంగళవారం పడిన వర్షం వల్ల వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.

## ఏమి సాధించారని ఉత్సవాలు ..

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏమి సాధించిందని దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నారని దుమ్ముగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోడి చంటి మాజీ సర్పంచ్ ఎస్సీ సెల్ డివిజన్ నాయకుడు కణితి సమ్మయ్యదొర ఎద్దేవా చేశారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన యూత్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. దుమ్ముగూడెం మండలంలోని ఒక్క గ్రామానికి అయినా పూర్తి స్థాయిలో మిషన భగీరథ నీళ్ల అందుతున్నాయా ...? కనీసం పైపులైన్ మరమ్మతులు కూడా నేటికి పరిస్థితి నెలకొందని, మండలంలో విద్యుత్ వెలుగులు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని, రైతులకు గిట్టుబాటు ధర అందడం లేదని, తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ నేటికి అమలు కాలేదని నిరుద్యోగ భృతి హామీ ఏమైందని, కేజీ టూ పీజీ విద్య ఊసే లేదని, ఇన్ని సమస్యలను పెట్టుకుని ఏదో సాధించినట్లు దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు అని వారు విమర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్సా రాఘవ, మడకం ఇరమయ్య, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యాసేవా పురస్కారం అందుకున్న బెక్కంటి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కొత్తగూడెంలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండలం బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్.ఎం.బెక్కంటి శ్రీనివాసరావుకు జిల్లా ఉత్తమ విద్యాసేవా పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కొత్తగూడెం శాసనసభ్యుడు వనమా వెంకటేశ్వరరావు చేతులమీదుగా అందించారు. బండారుగూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల గత నాలుగు సంవత్సరాలుగా అనేక రంగాలలో అభివృద్ధిని సాధిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులను కైవసం చేసుకుంది. జాతీయ స్థాయి అవార్డుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు - మన బడిలో ఎంపిక చేసి నివేదికను కేంద్రానికి పంపించింది. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య,మౌలిక సదుపాయాలు, కల్పనలో కృషి చేసినందుకు హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు ఈ పురస్కారాన్ని అందుకోవడం పట్ల తోటి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పలువురు అధికారులు అభినందించారు. తనకు ఈ పురస్కారం రావడానికి అన్ని విధాల సహకరించిన విద్యాశాఖ అధికారులకు దుమ్ముగూడెం మండల అధికారులకు బెక్కంటి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ చొరవతో విద్యారంగాభివృద్ధి

**-విద్యార్థులు ప్రభుత్వవిద్యను సద్వినియోగం చేసుకోవాలి**

**-వంగవీడులో విద్యాదినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్,లింగాల**

మధిర,జూన్20ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యారంగాభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాల కమల్‌రాజ్ పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాలలో బాగంగా మంగళవారం నిర్వహించిన విద్యాదినోత్సవంలో బాగంగా మధిర మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో మన ఊరు-మనబడి' పథకం కింద నిర్మించిన అదనపు తరగతిగదులు,వంటశాల, బల్లాలను, మంచినీళ్ళట్యాంకును జిల్లా కలెక్టర్ విపిగౌతమ్‌తో కలిసి లింగాల ప్రారంభించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందచేసిన కలెక్టర్ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వం అందిస్తున్న విద్యను, తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని తల్లితండ్రులను కోరారు. పలువురు విద్యార్థులతో మాట్లాడిన ఆయన పాఠశాలలో విద్యాభోదన ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో లింగాలకమల్‌రాజ్ మాట్లాడుతూ సిఎంకెసిఆర్ దూరదృష్టితో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు 'మన ఊరు-మనబడి' కార్యక్రమాన్ని చేపట్టి పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, విద్యారంగంలో మౌళిక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఉచిత విద్యభోదనతో పాటు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూలు, నోట్‌పుస్తకాలతో పాటు ఉదయం రాగి జావను, మధ్యాహ్నభోజనాన్ని అందించడంతో పాటు నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషిజరుగుతోందన్నారు.

**మండలంలో పలు పాఠశాలల్లో ప్రారంభోత్సవాలు :**

మన ఊరు-మనబడి లో బాగంగా మండల పరిధిలోని రాయపట్నంలో రూ.18లక్షలతో, దెందుకూరు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాల కమల్‌రాజ్ ప్రారంభించారు. సిరిపురం, కృష్ణాపురం గ్రామాలలో జరిగిన విద్యాదినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కాగా ప్రభుత్వ పాఠశాలే ముద్దు-ప్రయివేటు వద్దు' అంటూ అన్ని ప్రభుత్వ పాఠశాలల పరిధిలో విద్యార్థులతో ఉపాధ్యాయులు ర్యాలీని నిర్వహించారు. ప్రతి పాఠశాల ఆవరణలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. మండల పరిధిలో, మున్సిపాలిటీ పరిధిలో జరిగిన కార్యక్రమాలలో ఎంపిపి లలిత,ఎంఇవో వై.ప్రభాకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మున్సిపాలిటీ పరిధిలో ఛైర్‌పర్సన్ మొండితోకలత, వైస్‌ఛైర్పర్సన్ విద్యాలత వెంకటరెడ్డిశీలంలతో పాటు అధికారులు ,ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమపథకాలు అందాలి

**-ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నాలో 'పాలడుగు'**

మధిర,జూన్20ప్రభాతవార్త



మండలంలో అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమపథకాలను అందించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగుభాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు. మంగళవారం సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా విజయవంతమైంది. ఈకార్యక్రమంలో పాల్గొన్న భాస్కర్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పిన హామీ అమలు చేయలేదన్నారు. నిరుపేదలకు గ్రామాలలో కట్టిన ఇండ్లను అందించాలని, మిగిలిన వారికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రూ.5లక్షల చొప్పున అందచేయాలని డిమాండ్‌చేసారు. అలాగే ప్రతి సంక్షేమపథకం అర్హులైన వారికి అందుతుందా లేదా అన్న విషయంలో ప్రచారాలకు ఆచరణకు పొంతన లేకుండా ఉన్నదని అన్నారు. 57ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి ఫించన్‌ను అందచేయాలని,కొత్తరేషన్‌కార్డులను మంజూరు చేయాలని, కార్డుల్లో మార్పుచేర్పులకు అవకాశం కల్పించాలని అన్నారు. బిసిలు అందరికి రూ.1లక్ష అందచేయాలని,మధిర పట్టణంలో సివిల్‌సప్లై గోడౌన్‌ను నిర్మాణం చేపట్టాలని డిమాండ్‌చేసారు. ఈమేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నాయకులు,హాజరైన వారితో కలిసి తహశీల్దార్ జి.కృష్ణకు వినతిపత్రాన్ని అందచేసారు. ఈకార్యక్రమంలో నాయకులు శీలంనర్సింహారావు, పడికండిమురళి, ఫణీంద్రకుమారి, మందాసైదులు మద్దాలప్రభాకర్, తేలప్రోలురాధాకృష్ణ, వడ్రానపుమధు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంధు గడువు పొడిగించాలి

**పేదలకు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు మంజూరు చేయాలి**

**సీపీఐ (ఎం) ర్రాష కమిటీ సభ్యులు పొన్నం**

**తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన**

చింతకాని, జూన్ 20, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బందు పథకం ధరఖాస్తు తేదీ పొడిగించాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతకాని మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలకు ఇండ్ల స్దలాలు పంపిణీ చేయాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన చేశారు. ఈ సందర్బంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బందు పథకం ధరఖాస్తు గడువు తేదీని పొడిగించాలని, కుల, ఆదాయ దృవీకరణ పత్రాలు మంజూరు కాకపోవడంతో చాలామంది అర్హులు ధరఖాస్తు చేసేకోలేదని, పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ మంగీలాల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకిరాములు, అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్, పార్టీ మండల కమిటీ సభ్యులు కాటబత్తిని వీరబాబు, రాచబంటి రాము, పంగా గోపయ్య, నన్నక కృష్ణమూర్తి, లింగం కోటేశ్వరరావు, గడ్డం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## గుండెపోటుకు తక్షణచికిత్స 'సిపిఆర్'

**-అవగాహన కార్యక్రమంలో వైద్యుడు వెంకటేష్**

మధిర,జూన్20ప్రభాతవార్త



గుండెపోటుకు గురైన వారిని గుర్తించి తక్షణమే ప్రాధమికంగా సిపిఆర్ చికిత్సను అందించడం ద్వారా ప్రాణాపాయంనుండి కాపాడవచ్చునని మాటూరుపేట పిహెచ్‌సి వైద్యాధికారి బి.వెంకటేష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద స్విమ్మర్స్,వాకర్స్ సభ్యులకు సిపిఆర్‌పై ఆయన అవగాహన కల్పించారు. సిపిఆర్‌ను ఏవిధంగా చేయాలని, దీనికి గాను తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనంతరం వైద్యచికిత్సకోసం తరలింపు వంటి అంశాలపై డెమోను ఆయన చేసి చూపించారు. ఈకార్యక్రమంలో వైద్యవిబాగానికి చెందిన ఊటుకూరు భాస్కర్‌రావుతో పాటు స్విమ్మర్స్ ఉన్నారు.

## బీటీపీఎస్ రైల్వే లైన్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

**-మణుగూరు తహసీల్ధార్ కార్యాలయం ఎదుట దీక్షలు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:




మణుగూరు బీటీపీఎస్ రైల్వే ట్రాక్ నిర్మాణంలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్ధార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. మంగళవారం దీక్షా శిభిరాన్ని సామాజిక కార్యకర్త కర్నే రవి సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో విచారణ జరుగుతున్నప్పటికీ కోర్టు తీర్పు రాక ముందే రైల్వే ట్రాన్ నిర్మాణ పనులు చేపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు భూములు కోల్పోయిన నిర్వాసితులకు అన్ని రకాలుగా న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సురేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ మార్చ్‌లో పినపాక కాంగ్రెస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:



సీఎల్‌పీ నేత, మధిర శాసన సభ్యులు భట్టి విక్రమార్క సూర్యపేట జిల్లా నకిరికేల్ కేతుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మంగళవారం పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లి పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యతో కలిసి భట్టి విక్రమార్కను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పినపాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, కొత్తపల్లి సత్యనారాయణ, శివ, శ్రీనివాసరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## సత్యాగ్రహ దీక్షను విరమింపజేయించిన ఎడవల్లి

పాల్వంచ, జూన్ 20 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలో తెలంగాణ ఉద్యమకారులు చేపట్టిన 24 గంటల సత్యాగ్రహ దీక్షను టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పండ్లరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. రాష్ట్ర సాధనలో ప్రాణాలకు తెగించి ఉద్యమాలు చేసిన ఉద్యమకారులకు కేసీఆర్ అన్యాయం చేశాడని, తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులు ఆమరణ నిరాహార దీక్షలో కూర్చుంటే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణను వ్యతిరేకించిన వారు కేసీఆర్ పక్కన అధికారంలో కూర్చున్నారని, ఉద్యమకారులను హీనంగా, తెలంగాణ ద్రోహులను వీరులుగా చూపి వారిని అందలం ఎక్కించారని, కోదండరాం వంటి వారినే కేసీఆర్ తన అధికార దాహం కోసం పక్కన పెట్టారని, వ్యక్తులను, వ్యవస్థలను వాడుకొని వదిలేయడం ఆయనకు పరిపాటి అని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తథ్యమని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, వెంకన్న గౌడ్, బద్ది కిషోర్, బత్తుల వెంకటేశ్వరరావు, చంద్రగిరి సత్యనారాయణ, రషీద్, మంజూర్, గౌస్, ఉబ్బెన శ్రీను, రాము, పెద్ది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న జీఎంకు సన్మానం

కొత్తగూడెం, జూన్ 20 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో మంగళవారం నాడు ఏరియా జీఎంగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న జీఎం జక్కం రమేష్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, 11మెన్ కమిటీ మెంబర్ కాపుకృష్ణ దంపతులు ఘనంగాసన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు. పుష్పగుచ్చాలు అందించారు. జీఎంగా బాధ్యతలు స్వీకరించిన కొద్ది రోజుల్లోనే ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి, రవాణా లక్ష్యం సాధించడంలో ప్రతీ కార్మికునికి చేరువలో ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో ముందున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, జోసెఫ్; రాంసింగ్, అశోక్, రాజీరు, సూరజ్, తిరుపతి, రమణ, లక్ష్మణరావు, వేణు, దొమ్మేటి నాగేశ్వరరావు, సూరిబాబు, మామిడి రాజేశ్వరరావు, రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

## 108 వాహనంలో మహిళ ప్రసవం

ములకలపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :

పురిటినొప్పులతో ప్రసవానికి వెళుతూ మార్గమధ్యంలో 108లో మహిళ ప్రసవించిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని పాతగుండాలపాడు గ్రామానికి చెందిన కోంద్రు రాధ పురిటినొప్పులు రావడంతో ఆశ కార్యకర్త 108 అంబులెన్స్‌కు సమాచారం అందించింది. సమాచారం అందుకున్న అన్నపురెడ్డిపల్లి 108 సిబ్బంది గర్భిణి వద్దకు చేరుకుని ప్రాథమిక పరీక్షలు నిర్వహించి అంబులెన్స్‌లో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటినొప్పులు ఎక్కువగా రావడంతో ఈఎంటీ నాగరాజు ఇది గమనించి పైలెట్ రాజాకు చెప్పి అంబులెన్స్‌ను పక్కకు ఆపారు. రాధకు అంబులెన్స్‌లోనే పురుడుపోయడంతో ఆడశిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వారు తెలిపి ఆమెను భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో జాయిన్ చేయించారు. కుటుంబసభ్యులు 108 ఈఎంటీ, పైలెట్‌లకు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

# అభివృద్ధిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది

**- ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు**

చంద్రుగొండ, జూన్ 20 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉందని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. చంద్రుగొండ మండలం దామరచర్ల, బెండాలపాడు గ్రామాల్లో మన ఊరు మనబడి పథకం కింద మరమ్మతులు పూర్తి చేసుకున్న రెండు పాఠశాలలను మంగళవారం ఆయన ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం తొమ్మిదేళ్ల కాలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేసేందుకు దశాబిద ఉత్సవాలు జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మొక్కలు నాటారు. విద్యార్థులు ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులకు రాగిజావ, పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి, ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావు, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ రసూల్, ఎంపీడీవో రేవతి, సీడీపీవో నిరనమలాజ్యోతి, ఎంపీవో వీరభద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు సత్తి నాగేశ్వరరావు, వెంకటనారాయణ, శివప్రసాద్, మేడా మోహన్‌రావు, నాగరాజులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌లో రైతాంగ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

**-ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా**

ములకలపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :

ఖరీఫ్ సీజన్‌లో రైతాంగం సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు సమస్యలతో కూడిన మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ మాట్లాడుతూ జూన్ మొదటివారం నుంచి సాగుకు సన్నద్ధమవుతున్నారని, ఎప్పుడూ లేనివిధంగా గత రబీ సీజన్‌లో అకాలవర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగం ప్రతి గింజ కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వం హామీ సరిగా అమలుజరగలేదని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్‌లో కౌలు రైతులతో సహా రైతాంగానికి అవసరమైన వడ్డీలేని రుణాలు విత్తనాలు, ఎరువులు, మందులు, పరికరాలు ఉచితంగా సహకార సంఘంలో అందించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణసౌకర్యం సబ్సిడీలు హక్కుగా కల్పించాలని డిమాండ్ చేశారు. వడ్డీలేని కొత్త రుణాలు ఇవ్వాలని, పంటలకు కనీస మద్దతు ధరలు స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, అధికారులు నకిలీ విత్తన వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలని, పోడుదారులకు హక్కులు కల్పించి రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.




## మానవత్వ పరిమళించిన వేళ

**-అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి రూ.5,08,500ల ఆర్థిక సహాయం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొడ్డు రామాంజిరెడ్డి గత 11వ తేదీన ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కింద పడడంతో వెంటనే మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద హస్పిటల్‌కు తరలించారు. హస్పిటల్‌లో ఇప్పటి వరకు రూ.8లక్షలకు పైగా ఖర్చు అవ్వగా ఆర్థికంగా, వారి కుటుంబం బలహీనులు కావడంతో గ్రామస్తుల సహకారంతో వారి స్నేహితులు ఫండ్ రైసింగ్ ఫర్ అంజిరెడ్డి వాట్సాప్ గ్రూప్ పెట్టి వారి కుటుంబానికి ఎంతోకొంత ఆర్థిక సహాయం చేద్దామని అడగగానే స్పందించిన అనూహ్యంగా స్పందించి ఎవరికి తోచిన విదంగా వారు ఆర్థిక సహాయం చేయడంతో ఇప్పటి వరకు రూ.5,06,500లు రావడంతో మంగళవారం అంజిరెడ్డి నివాసంలో వచ్చిన నగదును వారి తల్లిదండ్రులకు అందజేసి మనోధైర్యం కల్పించారు. స్నేహితులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు,ప్రస్తుతం వారి కుటుంబం వారి కుటుంబం ఆర్థికంగా బలహీనులు కావడం చేత ఫండ్ రైసింగ్ చేయాలని స్నేహితులు, స్థానికులను ప్రజాప్రతినిధులను కోరగా తక్షణమే స్పందించి సహాయం అందించిన ప్రతి ఒక్కరికి అంజిరెడ్డి, స్నేహితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తమ స్నేహితుడికి ఎంత పెద్ద మొత్తంలో విరాళాలు సేకరించి కుటుంబానికి అండగా నిలవరం పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

# మండలంలో అంబరాన్నంటిన విద్యా దినోత్సవ సంబరాలు

**-రూ.35లక్షల మనఊరు-మనబడి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు**

**-విద్యా దినోత్సవంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**

ములకలపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ములకలపల్లి మండల కేంద్రంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఈ వేడులకు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యఅతిధిగా హజరై పొగళ్లపల్లి, ఒడ్డురామవరం గ్రామాల్లోని పాఠశాలల వద్ద రూ.35లక్షల మన ఊరు-మనబడి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి తరగతిలో కాసేపు కూర్చుని కబుర్లు చెప్పారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న విద్యాదినోత్సవంపై విద్యార్థులకు విద్యాప్రగతిని వివరించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, గురుకులాల అభివృద్ధిని చిత్రరూపంలో ప్రదర్శించగా దానిని ఆయన తిలకించారు. అదేవిధంగా పిల్లలతో కలిసి డ్యాన్స్ చేశారు. ఈ విద్యా దినోత్సవంలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న సృజన సీఎం కేసీఆర్ గెటప్ వేసి అద్భుతంగా ప్రదర్శన ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్ల నాగమణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, జెడ్పీటీసీ సున్నం నాగమణి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎంఈవో



జూలూరుపాడు, జూన్ 20 - ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని ఎంఈవో జి.వెంకట్ అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలకు నూతన హంగులతో రూపు దిద్దుకోవడంతో పాటు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని 55 ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. పాపకొల్లు ఉన్నత పాఠశాలలో ఆయన జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. వారంలో మూడు రోజుల పాటు విద్యార్థులకు రాగిజావ అందించాలని, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు చెప్పారు. గుండెపుడి, పడమటి నర్సాపురం ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫాం పంపిణీ చేశారు.

## రైతుల పాతరుణాలు రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలి

జూలూరుపాడు, జూన్ 20 - ప్రభాతవార్త:



ప్రగతిశీల అఖిలభారత రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తహసీల్దార్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ పాల్గొని మాట్లాడుతూ... రైతు దేశానికి వెన్నుముక అంటూ రైతు లేనిదే రాజ్యం లేదంటూ ఎన్నికల ముందు మాట్లాడే ప్రభుత్వాలు ఎన్నికల తర్వాత ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా పథకాలను నీరుగారుస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులకు ఖరీఫ్ సీజన్‌లో పాత అప్పులను రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎరువులు, విత్తనాలు ప్రభుత్వం సకాలంలో అందించడంలో వైఫల్యం చెందుతున్నారని, దీని కారణంగా దళారులు బ్లాక్ మార్కెట్‌లో నకిలీ విత్తనాలు అమ్మి లక్షలాది రూపాయలు గడిస్తున్నారని, ప్రభుత్వం వాటిని నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల వీరభద్రం, తోటకూరి నరేష్, కంగాల వెంకటమ్మ, బానోత్ ధనవంతరావు, కల్తీ శేఖర్, పూనెం శ్రీను పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి అవార్డు వచ్చినందుకు అభినందనలు

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 20 - ప్రభాతవార్త: శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రంగాల్లో కొత్తగూడెం మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్రస్థాయి అవార్డును సాధించి రాష్ట్ర మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ల చేతుల మీదుగా అవార్డును స్వీకరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కమిషనర్ రఘులను పట్టణ నాయకులు అభినందించారు. బీఆర్ఎస్, టీబీజీకేఎస్, జిల్లా మాలమహానాడు నాయకులు మధుసూధన్ చిన్ని నేతృత్వంలో టీబీజీకేఎస్ కార్పొరేట్ బ్రాంచి కార్యదర్శి జే.శ్రీనివాస్, ఎం.వెంకటరెడ్డి, మాలమహానాడు నాయకులు కూరపాటి రవీందర్, నాగేందర్, కృష్ణ, నరేష్, ప్రవీణ్‌లు వారిని శాలువ కప్పి సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించారు. మున్సిపల్ కార్యాలయంలో కలిసిన కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, వేముల ప్రసాద్, పరమేష్ యాదవ్‌లనుకూడా ఈ సందర్భంగా అభినందించారు. ప్రస్తుత పాలకమండలి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో, కృషితో పట్టణ ప్రజల సహకారంతో ఇది సాధ్యమైందని చైర్‌పర్సన్ అన్నారు.



## బీఎల్‌వోలకు సహకరించండి: తహసీల్దార్

లక్ష్మీదేవిపల్లి, జూన్ 20 - ప్రభాతవార్త:



మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటరు జాబితా సవరణకు వచ్చే బీఎల్‌వోలకు ప్రజలు సహకరించాలని తహసీల్దార్ నాగరాజు కోరారు. ఓటరు జాబితాలో ఏమైనా తప్పులు ఉంటే ఫారం 8 ద్వారా సరిచేసానతరని, 1.10.2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఫారం 6 ద్వారా కొత్త ఓటుకు ధరఖాస్తులు తీసుకుంటున్నారని, చనిపోయిన వారి ఓటు తీసివేయడం ఫారం 7 ద్వారా జరుగుతుందన్నారు. మండలంలోని అందరూ ప్రజలు తమ ఓటు ఓటరు జాబితాలో సరిగా ఉందో లేదో సరిచూసుకోవాలని, బీఎల్‌వోలకు సహకరించాలని కోరారు.

## మన ఊరు - మనబడితో



## పాఠశాలల ఆధునీకరణ

పాల్వంచ, జూన్ 20 - ప్రభాతవార్త: పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా మన ఊరు - మనబడి పథకాన్ని చేపట్టి పాఠశాలల ఆధునీకరణకు శ్రీకారం చుట్టిన మహోన్నత నేత మన సీఎం కేసీఆర్ అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవం నిర్వహించారు. పాత పాల్వంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రానయలీ జరిగింది. పాఠశాలలో పతాకావిష్కరణ జరిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు హెచ్ఎం కే.రమ రూ.14 వేల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ అక్కల భవాని, గ్రామస్తులు బొందిల రాంబాబు, గడ్డం రమణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యా దినోత్సవం సందర్భంగా ర్యాలీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవ కార్యక్రమాన్ని దుమ్ముగూడెం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. దుమ్ముగూడెం జూనియర్ కళాశాలలోని ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. దుమ్ముగూడెం జూనియర్ కళాశాలలో గత దశాబ్ద కాలంగా సాధించిన అబివృద్ధి, ఫలితాల గురించి ప్రిన్సిపల్ వివరించారు.




## పిల్లలకు మద్యాహ్న భోజనం అందించిన అజ్మత్‌పాషా

సుజాతనగర్, జూన్ 20 - ప్రభాతవార్త:



బడిబాట కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల ముస్లీం మైనార్టీ చైర్మన్, టిప్పిల్లా చికెన్‌షాపు యజమాని ఎస్‌కే అజ్మత్‌పాషా (అజ్జు) మంగళవారం పిల్లలకు ఆహారం అందించారు. సుజాతనగర్ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి చదువుతున్న పిల్లలకు తమవంతుగా మద్యాహ్న భోజనం ఏర్పాటు చేయించారు. సుజాతనగర్ ఎస్సై పందుగ తిరుపతిరావు చేతుల మీదుగా పిల్లలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్, వీరాపురం రామలక్ష్మణ్‌రావు, రాజేష్, హెచ్ఎం నేతాజీ, రవి భాస్కర్, టీచర్లు పాల్గొన్నారు.

## చరిత్ర గదులను మార్చేది చదువే

### - గ్రంథాలయంలో విద్యాదినోత్సవం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 20 - ప్రభాతవార్త:



విద్య, విజ్ఞానంతోనే వికాసం సాధ్యమవుతుందని, చరిత్ర గతులను మార్చి బ్రతుకు వెతలను తీర్చేది చదువొక్కటే అని తెలంగాణ మలిదశ ఉద్యమనేత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్య దినోత్సవాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసిన తర్వాత గౌరవ వందనం చేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నేటి నాగరికత విలసిల్లడానికి చదువే ఏకైక కారణమని, అట్టడుగు స్థాయి నుంచి ఎందరో నేడు ఉన్నత శిఖరాలు అదిరోహించారంటే అది కేవలం విద్య ద్వారానే సాధ్యమైందని అన్నారు. తలరాతను మార్చగల సత్తా కేవలం చదువుకే ఉందని, అలాంటి చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా ఆస్వాదించిన వారు నేడు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని చదువుల తల్లితో సహవాసం చేస్తూ విద్యార్థులంతా ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు డి.వరలక్ష్మీ దేవి, జి. మణిమృదుల, శాఖ గ్రంథ పాలకుడు మధుబాబు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



# ఆధార్ అప్‌డేట్ మన చేతుల్లో



## గడువు పెంచిన ప్రభుత్వం

## సెప్టెంబర్ 14 వరకు అవకాశం

కరకగూడెం,ప్రభాతవార్త:

ఆధార్ కార్డు అప్‌డేట్ గడువు పొడిగించారు. పదేళ్ల పూర్తియిన ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకోవాలని యుఐడీఏఐ నిర్దేశించిన విషయం తెలిసిందే. ఈ నెల 14తో గడువు ముగియగా మరో మూడునెలలు పెంచారు. కాగా బ్యాంకు ఖాతా నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షల వరకు ప్రతి దానికీ ఆధార్ కార్డు తప్పనిసరిగా మారింది. ఎంతో ప్రాధాన్యం ఉన్న ఈ కార్డును పదేళ్ల కోసారి తప్పనిసరిగా అప్‌డేట్ చేయించుకోవాలని విశిష్ట గుర్తింపు పొందిన ప్రాధికార సంస్థ (యుఐడిఏఐ) నిర్దేశించిన విషయం తెలిసిందే. కేంద్రం మూడునెలల వరకు ఎలాంటి రుసుము చెల్లించకుండా దరఖాస్తు దారుడు ఆన్‌లైన్‌లో ఉచితంగా నవీకరణ చేసుకునే వెసులుబాటు కల్పించగా మరో మూడు నెలలు పొడిగించింది. ఈ నేపథ్యంలో సొంతంగా అప్‌డేట్ చేసుకునే విధానం కథనం..

**రెండు పద్ధతుల్లో నవీకరణ:**

రెండుపద్ధతుల్లో ఆధార్ అప్‌డేట్‌కు కేంద్రం అవకాశ కల్పించాంది. కప్యూటర్పరిజ్ఞానమున్న వారు 'మై ఆధార్ పోర్టల్,ఎం ఆధార్‌యాప్ ద్వారా ఉచితంగా చేసుకోవచ్చు. రెండో పద్ధతిలో మండల కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో కొనసాగుతున్న శాశ్వత ఆధార్ కేంద్రాల సాయంతో చేసుకోవచ్చు. శాశ్వత ఆధార్ కేంద్రా ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుంది.

**స్వయంగా చేసుకోవాలంటే ఇలా..:**

ముందుగా మై ఆధార్.యూఐడీఏఐ. జీవోవీ.ఇన్ పోర్టల్ తెరవాలి. ఫోన్ నెంబర్ నమోదు చేసి వచ్చే ఓటీపీతో లాగిన్ కావాలి. మార్పు చేసుకోవాలనుకునేవారు డాక్యుమెంట్ అప్‌డేట్ ఆప్షన్ క్లిక్ చేయాలి. పేరు ఇతర వివరాలు రుజువు చేస్తూ తగిన ధృవపత్రాలు అప్‌లోడ్ చేయాలి. అనంతరం చిరునామా రుజువు చూపుతూ ఉన్న మరో ధృవీకరణ పత్రాన్ని అప్‌లోడ్ చేసి సబ్‌మిట్ చేయాలి. ఇవన్నీ పూర్తి అయ్యాక నవీకరణ పూర్తి అయినట్లు రసీదు డౌన్లోడ్ అవుతుంది. ఫోన్ నెంబరుకు సంభందిత మెసేజ్ వస్తుంది.

**వీరికి తప్పని సరి :**

2010 నుంచి 2018 వరకు ఆధార్ నమోదు దారునికి కార్డుపై పేరుతోపాటు తండ్రి పేరు, భర్త అనే విధంగా బంధుత్వం ఉంటుంది. 2018 తరువాత వాటిని తొలిగించి కేవలం కేరాఫ్ గా కొనసాగిస్తున్నారు. కేరాఫ్ లేక పోతే తప్పని సరిగా నవీకరించుకోవాలి. 2009లో ఆధార్ ప్రారంభమైన సమయంలో వ్యక్తిగత వివరాలు నమోదు చేశారు. తప్ప ధృవీకరణ పత్రాలు అప్‌లోడ్ చేయాలేదు. ప్రస్తుతం పదేళ్లకోసారి తగు ధృవ పత్రాలు పొందుపరచేలా నిభందనలు చేర్చడంతో కార్డు దారుల వివరాలు కచ్చితత్వంలో ఉంటాయి..

**జెండర్ మార్పు ఒక్కసారి మాత్రమే:**

జెండర్ (లింగం) విషయంలో తప్పులు సవరించకోవాలంటే అక్కసారి మాత్రమే అవకాశం కల్పించారు. ఇందుకు తప్పని సరిగా అర్హత గల గుర్తింపు పత్రాన్ని జతచేయాలి. మరోసారి తప్పును సవరించాలంటే ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లాల్సిందే. దరఖాస్తు దారుడు ఈ విషయాన్ని విస్మరించవద్దు. ప్రతి పదేళ్లకోసారి ఆధార్‌లో చిరునామా స్థానికతను నిర్ధారించుకుంటూ నవీకరణ చేసుకోవాలి. ఇందుకు చిరునామ ధృవీకరణ పత్రాన్ని జత చేయాలి.

**దరఖాస్తు మూడు కేటగిరీలు :**

గతంలో కార్డులో మార్పులకు రెండు రకాల దరఖాస్తులుండగా ప్రస్తుతం వయసు ఆధారంగా మూడు కేటగిరీలుగావిభజించారు. ఐదేళ్లలోపుపిల్లలు మొదటి 5 నుంచి 18 ఏళ్ల వారికి రెండో 18 ఏళ్ల పైబడిన వారికి మూడో కేటగిరీగా చేశారు. ఆన్‌లైన్‌లో అయినా శాశ్వత కేంద్రాల్లో అయినా వీటిని పూర్తించాల్సి ఉంటుంది.

**పుట్టిన తేదీ మార్పు ధృవీకరణ పత్రమే :**

గతంలో పుట్టిన తేదీ మార్పులకు యుఐడీఏఐ నమూనా ఫారం పూరించి గెజిటెడ్ అధికారి సంతకం తీసుకుంటే సరిపోయేది. పాన్‌కార్డులోని పుట్టిన తేదీ అధికారికంగా ధృవీకరించుకునే వీలుండేది. ప్రస్తుతం చిన్నారులకు తప్పని సరిగా గ్రామ పంచాయితీలు పురపాలక సంఘం జారీ చేసిన పుట్టిన తేదీ ధృవ పత్రాన్ని సమర్పించాల్సిందే కార్డులో ఒక్కసారి మాత్రమే పుట్టిన తేదీ మార్పు కోవచ్చు రెండోవ సారి మార్చాలనుకుంటే రాష్ట్ర రాజధానిలోని కార్యాలయానికి వెళ్లి అందుకు తగిన వివరణ ఇస్తూ తగిన ధృవపత్రాలు సమర్పించాలి.

# తెలంగాణ ఏర్పడిన తరువాత విద్యా వ్యవస్థ మరింత అభివృద్ధి చెందింది

## -మన ఊరు మన బడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ

## -జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్

ఎర్రుపాలెం ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం జరుపుకుంటున్న తెలంగాణ విద్య దినోత్సవము, విద్యారంగంలో తెలంగాణ సాధించిన విజయాలపై సభలు కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ మొదటిగా పెద్దగోపవరం గ్రామంలో హాజరై గ్రామంలో పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసారు. అనంతరం పెద్దగోపవరం గ్రామంలో హాజరై గ్రామంలో పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసారు. అనంతరం పెద్ద గోపవరం, మీనవోలు పాఠశాలలో నూతనంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో నూతనంగా నిర్మించుకున్న అదనపు తరగతి గదులను, వంటశాల మౌళిక వసతులను పిల్లలకు టీచర్స్‌కు నూతన బల్లలు మంచి నీళ్ల ట్యాంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఎన్నో రంగాలలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందిందని దానిలో భాగంగా విద్యారంగం మరింత అభివృద్ధి పరుగులు పెడుతుందని గురుకుల స్కూల్ ద్వారా, మన ఊరు మన బడి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ ఏర్పడిందని పెద్దపీట వేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రికు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరైయ్యారు.


# విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

## -జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు,

## అడిషనల్ కలెక్టర్ మొగిలి స్నేహలత

బోనకల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం జరుపుకుంటున్న తెలంగాణ విద్య దినోత్సవము, విద్యారంగంలో తెలంగాణ సాధించిన విజయాలపై సభలు కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, అడిషనల్ కలెక్టర్ మొగిలి స్నేహలత, బొనకల్ మండలం కలకోటలో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలకు హాజరై ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించుకున్న అదనపు తరగతి గదులను, వంటశాల మౌళిక వసతులను, పిల్లలకు, టీచర్స్ కు నూతన బల్లలు, మంచి నీళ్ల ట్యాంక్‌ను ప్రారంభించారు. పిల్లలకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. అనంతరం ప్రభుత్వం పిల్లలకు స్కూల్‌లో రాగి జావా అందిస్తున్న క్రమంలో మంగళవారం పిల్లలకు రాగి జావా ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఎన్నో రంగాలలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందిందని దానిలో భాగంగా విద్యారంగం మరింత అభివృద్ధి పరుగులు పెడుతుందని మన ఊరు మన బడి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ ఏర్పడిందని, విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, జడ్పిటిసి సభ్యులు సుధీర్‌కుమార్, గ్రామసర్పంచ్ వెంగళ దయామని, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



# కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మౌలిక వసతులు

టేకులపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మౌలిక వసతులతో విద్యాబోధన జరుగుతుందని ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ అభిప్రాయపడ్డారు. మంగళశారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో మహాత్మగాంధీ విగ్రహానికి పూల మాల వేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తడికలపూడి ఉన్నత పాఠశాల ఆవరణంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిరేపేదలకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించడంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం విద్యారంగంలో విప్లవత్మక మార్పులకు శ్రీకారం చుడుతోందని అన్నారు. 26 స్కూల్‌లో మండలాలల్లో సెలెక్ట్ అయిన 5 కోట్ల రూపాయల్ని వెచ్చించి ప్రతి స్కూల్‌లో ఏదైతే సెలెక్ట్ చేయబడిందో అందులో 12 రకాల మౌలిక వసతులు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆ పాఠశాలకు



అదనపు సంబంధించి భవనాలకు ఎక్కడైనా మరమ్మత్తులు చేయాల్సి నటువంటి అవసరం ఉన్నాయో వాటిని చేయించడం, రంగులు వేయించడం, విద్యార్థులకు టాయిలెట్స్ నిర్మాణం, డిజిటల్ తరగతులు, మంచి లైటింగ్, పాఠశాల ప్రాంగణంలో పచ్చని పరిసరాలు, మిషన్ భగీరథ నీళ్లు పంపుల ద్వారా పాఠశాలలో ఏర్పాటు చేయడం పరిశుభ్రమైన త్రాగునీరు ఆ స్కూల్లో ఎలక్ట్రీసిటి పరంగా ఉన్నటువంటి సమస్యలు అన్ని కూడా సరిచేయడం విద్యార్థులకు ఉపాధ్యాయులు కావాలసినటువంటి అన్ని వసతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సువరిపాలన అందిస్తుందన్నారు. ఆనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు చేసి అంగన్‌వాడీ చిన్నారులకు అక్షర అభ్యాసం చేయించారు. ఎంపీడీవో వీరబాబు, యంఈవో రాంసింగ్, పాఠశాల హెచ్‌ఎంలు లక్ష్మా, స్థానిక సర్పంచులు, బోడ సరిత, ఎంపిటిసి జాలాధి అప్పారావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షకార్యదర్శులు వరప్రసాద్, బోడ బాలునాయక్, నాయకులు బానోత్ రామనాయక్, బానోత్ కిషన్‌నాయక్, దళపతి శ్రీనివాసరాజు, మండల కోఆప్షన్ సభ్యులు మౌలాన, ఉద్యమకారుడు తేజావత్ రవి, బానోత్ రవి, జాటోత్ నరేష్, బానోత్ నాగేందర్, కుమ్మరి కిరణ్, బానోత్ రవీందర్, కొట్టె సురేష్, తదితరులు పాల్గొన్నారు.




# రైతులు మూడవ లైన్ భూ సేకరణ సహకరించాలి

బోనకల్ ప్రభాతవార్త:

గోవిందాపురం ఏ మూడవ రైల్వే లైన్ ఎంపసం భూ సేకరణ కోసం గ్రామపంచాయతీ ఆఫీసు వద్ద ఆర్‌డీఓ, గ్రామసర్పంచ్ అధ్యక్షతన రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రైతులు మూడవ లైన్ భూ సేకరణకు సహకరించాలని రైతులను కోరారు. సర్పంచ్ భాగం శ్రీనువాసరావు మాట్లాడుతూ.. గ్రామంలో రైతులకు చెరువు కింద దారి లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు అని, గతంలో దద్దు బాట దారి సర్వే చేయాలని బోనకల్ మండల రెవెన్యూ అధికారులు వినతిపత్రాలు అందించాం కానీ గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వే కారణంగా కొంత ఆలస్యం జరిగిందని దండు బాట దారి సర్వే చేసి హద్దులు చూపితే రైతులు గ్రామపంచాయతీ సహకారంతో రైతులకు పొలాలకు రోడ్డు నిర్మాణం పనులు మొదలు పెడతామని అలాగే చెరువు తూములు సెంటర్ డోర్ లేక నీళ్లు వృదాగా పోతున్నాయని, వాటిని కూడా రిపేర్ చేయాలని సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, ఆర్డిఓని కోరారు. స్పందించిన అధికారి సర్వే చేస్తాం అని, తూములు మరమ్మతులు చేస్తాం అని హామీ ఇచ్చారు.



# విద్యతోనే సామజిక చైతన్యం: పోలీస్ కమిషనర్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
విద్యా అభివృద్ధి చెందితేనే సామాజిక చైతన్యం అభివృద్ధి చెందుతుందని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహిస్తున్న విద్యా దినోత్సవం కార్యక్రమాన్ని చైర్ పర్సన్ హృదయ్ మెనాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై కమీషనర్ ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నారని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్య అభివృద్ధి చెందితే సంస్కృతి, సామాజిక విలువలు, ఆర్థిక ఎదుగుదల సాధ్యమవుతుందని అనానరు. కెపిఎం పాఠశాలలో విద్య అర్హతలు కలిగి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని అన్నారు. వారు విద్య మార్పులకు అనుగుణంఒగా శిక్షణ తరగతులకు హాజరై ఉత్తమ విద్యను విద్యార్థులకు అందించార న్నారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థులు గానం, నృత్యం, నాటకం, వ్యాసరచన పోటీలతో పాటు తెలంగాణ కవులు, రచయితలను నిర్వహించి ప్రోత్స హించాలని సూచించారు. ఈ సందర్భంగా సంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం అడిషనల్ డిసిపి కుమారస్వామి, ఆర్ఐ రవి, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనవాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.బి.ఐ.టి.లో క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 10 మంది విద్యార్థులు ఎంపిక

ఖమ్మం విద్యా విభాగం, జూన్ 20, ప్రభాతవార్త:



ప్రముఖ కంపెనీ, సాఫ్ట్ స్టాండర్స్ సొల్యూషన్ హైదరాబాదు ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవర్‌కు ఎస్‌బి.ఐ.టి కళాలల విద్యార్థులు 10 మంది ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీటెక్, సివిల్, ఈఈఈ, మెకానికల్ విభాగాకు చెందిన విద్యార్థుల కోసం కళాశాలలో కంపెనీ డ్రైవ్ నిర్వహించి వివిధ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. 108 మంది విద్యార్థులు ఈ డ్రైవ్‌కు హాజరు కాగా, సివిల్ నుండి 3, ఈఈఈ నుండి 2, మెకానికల్ నుండి 5 విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. దాత్రి మాట్లా డుతూ విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా సరైన ఉద్యోగాలు పొందేం దుకు యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు ఇష్ట పడి చదివి భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాక్షించారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు 242 మంది మంది విద్యార్థులు ప్లేస్ మెంట్ సాధించారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్. డా బి. రాజ్ కుమార్ క్యాంపస్ సెలక్షన్‌లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు. అనంతరం కంపెనీ హెచ్ఆర్‌సిని వి. మావిన్, శ్రీ హర్షను యాజమాన్యం ఘనంగా సత్కరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకడమిక్ డైరెక్టర్స్ డా. ఏ.వి.వి శివ ప్రసాద్, టిపీఓలు ఎన్. సరిత, పాల్గొన్నారు.

## ప్రియ దర్శిని కళాశాలలో పుల్ స్టాక్‌పై సాంకేతిక శిక్షణ

ఖమ్మం విద్యా విభాగం, జూన్ 20, ప్రభాతవార్త:
ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ సంవత్సరం విద్యార్థులకు స్వేచ్ఛ తెలంగాణ వారి చే వారం రోజుల పాటు ఫుల్ స్టాక్‌పై సర్టిఫికేషన్‌తో కూడిన శిక్షణా కార్యమ్రకాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్వేచ్ఛ తెలంగాణ సాంకేతిక నిపుణులు నరేందర్, ప్రశాంత్, సోహాన్ విద్యార్థులకు ఫుల్ స్టాక్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు, అకాడమిక్ డైరెక్టర్ వెంకటర రమణ, ప్రిన్సిపల్ డా. బి. గోపాల్, అధ్యాపకులు, టిపీవో, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**యోగా జీవితానికి ప్రాణవాయువు లాంటిది**
**జిల్లాలో ప్రశంసలు అందుకుంటున్న అరవింద ఉచిత యోగా ట్రస్ట్**
**నేడే అంతర్జాతీయ యోగా దినోత్సవం**



ఖమ్మం, జూన్ 20, ప్రభాతవార్త:
మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. ప్రాణవాయువుగా ప్రపంచాన్ని చుట్టేసింది. జూన్ 21 న అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలు దేశ దేశాన జరుపుకుంటున్నారు. అందులో భాగంగా ఖమ్మం నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న "అరవింద ఉచిత యోగా ట్రస్ట్" గత అనేక ఏళ్లుగా, వేలాది మందికి ఉచిత యోగాను అందిస్తూ ప్రశంసలు పొందుతుంది. యోగా నిర్వాహకులు బండి ఉష - దండ లక్ష్మణరావు దంపతులు వృత్తి రిత్యా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నప్పటికీ ప్రతి రోజు వందలాది మందికి ఆన్‌లైన్‌లో ప్రత్యక్ష్యంగా యగాసనాలు వేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు యోగా కేంద్రంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మానసిక, శారీరక, ఆధ్యాత్మిక ప్రశాంతత కోసం అనేక రుగ్మతల నుంచి బయటపడేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుంది. మోకాళ్ల నొప్పులు, మెడ నొప్పులు, నరాల బలహీనత, బీపీ, షుగర్, థైరాయిడ్, కొలెస్ట్రాల్ తగ్గుదల వంటి తదితర అనేక దీర్ఘకాలిక వ్యాధుల నుండి శారీరక శ్రమ నుండి బయటపడేందుకు అనునిత్యం అరవింద యోగా ట్రస్టులో ఉచితంగా శిక్షణ పొందేందుకు వెసులుబాటు



కల్పించడం అభినందనీయం. ప్రతి రోజు ఉదయం 5. గంటల నుండి దాదాపు 2 గంటలు వివిధ భంగిమలలో యోగసనాలు చేయిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారుదంపతులు. ఆ రోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. పలువురికి యోగా ద్వారా సేవ చే యాలన్న సంకల్పంతో బండి ఉష, దండ లక్ష్మణరావులు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ట్రస్టు ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు 200 మందికి ఆన్‌లైన్ ద్వారా, మరో 100 మందికి ప్రత్యక్ష్యంగ యోగాసనాలు చేయిస్తూ ప్రశంసలు పొందుతున్నారు. ఈ దంపతులు ఇద్దరు కవిత్వం, సాహిత్య రచనలలో ప్రావీణ్యం పొందారు. కవిత్వంలో బండి ఉష గిన్నీస్ బుక్‌ఆఫ్ రికార్డులో పేరు నమోదవడంతో పాటు అనేక అవార్డులు అందుకోవడం విశేషం. వారు ఇప్పటికే అనేక పుస్తకాలు రాసి రాష్ట్ర వ్యాప్తంగా పలువురు చేత ప్రశంసలు పొందారు. నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగానే ట్రస్టులో సేవా కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.




## ఘనంగా మన బస్తీ మన బడి కార్యక్రమం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించికొని మంగళవారం మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా 41వ డివిజన్‌లోని నిజాంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మాజీ హెడ్ మాస్టర్ పరంజ్యోతిను డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ సన్మానం చేసి, చిరు సత్కరం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంటో ఎర్పాటు చేసిన హెడ్‌మాస్టర్ మన్నే రోజ్ లీనాను అభినందించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్ పర్సన్ నాగమణి, భవిత సెంటర్ ఐఈఆర్‌పీ టీచర్ రాంసింగ్ నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యాదినోత్సవ వేడుకలు

**-వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్ నీరజ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్య దినోత్సవం సందర్భంగా స్థానిక 26వ డివిజన్ ఖాజీపుర ఉన్నత పాఠశాల నందు వివిధ జాతీయ నాయకుల వేషధారణలో ఉన్న విద్యార్థులతో జాతీయ పతాకం ఆవిష్కరణ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామకోటేశ్వరరావు జెండా ఎగురవేశారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిని తెలియజేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్యఅతిధిగా పాల్గొని తెలంగాణ విద్యాభివృద్ధి గురించి రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికై చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. పాఠశాలకు రూ.50వేలు వితరణగా ఇచ్చిన దాత కె.వి.నరసింహారావుని మేయర్ సన్మానించారు. పదవ తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు నగదు బహుకరుణ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రధానోపాధ్యాయులు కే.సాంబమూర్తి, జయరాజు, సిహెచ్.పద్మావతి, గౌసుద్దీన్ అహ్మద్, ఎండి.రిజ్వాన్, జి.సుజాత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## నాగమ్మకు నివాళులు అర్పించిన వడ్డెబోయిన నరసింహారావు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
25వ డివిజన్ ఎస్సీ కాలనీ వాసి నాగమ్మ(95) కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరురాలు అనారోగ్యంతో మరణించడం పట్ల డివిజన్ మాజీ కార్పొరేటర్ రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు సంతాపం వ్యక్తం చేశారు. గట్టికొండ నాగమ్మ నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నరసింహారావు వెంట డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పూర్ణచందర్, నాగిశెట్టి రాధాకృష్ణ, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మార్కపుడి నాగభూషణం, డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు ఖాజా, జానీ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు ఏరువా కృష్ణమూర్తి, నాగిశెట్టి యాదగిరి, గట్టికొండ గురుమూర్తి, గార్ల వెంకటేశ్వర్లు, గార్ల వెంకన్న, కందుకూరి ప్రదీప్, గార్ల రాము, నగర ఐఎన్‌టియుసి వన్ టౌన్ ప్రెసిడెంట్ పంది నరేష్ పాల్గొన్నారు.




# కేసీఆర్ పాలనలో విద్యారంగానికి పెద్దపీట

## భట్టుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రేగా

కరకగూడెం,ప్రభాతవార్త:

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల దినోత్సవంలో భాగంగా మంగళవారం కరకగూడెం మండలంలోని భట్టుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు.విద్యా దినోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మన ఊరు,మన బడి,ద్వారా సుమారు 27 లక్షల 84 వేల రూపాయలతో అభివృద్ధి చేసిన పాఠశాలను స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి ప్రారంభించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ఆలోచనతోనే మారిన బడుల రూపు రేఖలు.అభివృద్ధి చెందుతున్నాయని.సర్కారు బడుల్లో చదువు కునేందుకు,విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారని, తెలంగాణలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుం దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు నాణ్యమైన విద్యనందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 7,289 కోట్లను మంజూరు చేసింది.అని ఆయన గుర్తు చేశారు.పాఠశాలల్లో 12 రకాల మౌలిక వసతులు మరమ్మత్తుల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు కార్పోరేట్ స్థాయిలో పోటీ పడేవిధంగా ఉండాలని ప్రైవేట్ కార్పోరేట్ బడుల్లో ఎలాంటి వసతులు ఉంటాయో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అలాంటి వసతులు ఉండాలనే ఉద్దేశంతో మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిదని ఆయన గుర్తుచేశారు.గత ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకో లేదని బీఆరఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రభుత్వ పాఠశాల,కళాశాలలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన అన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం మండలం పద్మాపురం గ్రామానికి చెందిన కోరగట్ల సురేందర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు.బుధవారం అతని దశదిన కర్మలు ఉండగా మండల కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,పినపాక నియోజక కంగ్రెస్ పార్టీ నాయకులు బట్టా విజయ్ గాంధీ మంగళవారం సురేందర్ కుటుంభ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం కొంత డబ్బును ఆర్థిక సాయంగా అందజేసి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుదని పేర్కొన్నారు.

## పేద పిల్లలకు నాణ్యమైన విద్య కేసీఆర్ ఆశయం

### -జడ్పీటిసి పోశం నర్సింహారావు

మణుగూరు రూరల్,జూన్ 20 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయితీలోని మన ఊరు-మనబడి కార్యక్రమంలో నిర్మించిన ప్రాథమిక పాఠశాలను జడ్పీటిసి పోశం నర్సింహరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ.. నాడు పాఠశాలలో మౌళిక వసతులు లేవని,చెట్ల కింద,గుడిసెలలో చదువులు కొనసాగేవన్నారు. కానీ నేడు ధనవంతుల పిల్లలకు అందుతున్న నాణ్యమైన విద్య మారుమూల ప్రాంతాల్లోని పేదల పిల్లలకు కూడా అందాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వ విప్ రేగాకాంతారావు లక్ష్య మన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి తల్లిదండ్రులకు,గురువులకు,దేశానికి పేరుతేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చల బారతి,ఎంఈవో,ఎంపిడివో చంద్రమౌళి,ఎంపివో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

### -రూ.20వేలు అందజేసిన మిత్రులు

మణుగూరు రూరల్,జూన్ 20 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన సీనియర్ రిపోర్టర్ చామంచుల కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినా..సోమవారం దశదిన కార్య క్రమానికి హజరైన చిన్ననాటి మిత్రులు కొర్స వెంకటేశ్వర్లు, రావులపల్లి రాంమూర్తి,బికోబి,రాజ్ కంప్యూటర్ రాజు, కోటేశ్వరరావు, మానాది రమేష్, రంగబాబు, శంకర్, శ్రీనివాసరావు,సోంపల్లి శ్రీనులు హజరై మృతుడు కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మిత్రుడు చిన్న వయసులోనే మరణించడం బాధకరమన్నారు.ఎలాగైన స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని రూ.20వేలు నగదు కుటుంబ అవసరాల నిమిత్తం అందజేశారు.



## ఎమ్మెల్యే,సర్పంచ్ మధ్య వాగ్వాదం

కరకగూడెం,ప్రభాతవార్త:

ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు,భట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరావు మధ్య మంగళవారంవాగ్వాదం జరిగింది.. విద్యాదినోత్సవం కార్యక్రమం సందర్భంగా కరకగూడెం మండలం భట్టుపల్లి పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పచ్ తోలెం నాగేశ్వరరావు కూడా వచ్చారు,గ్రామస్తులు భగీరథ నీరు రావడం లేదని ఎమ్మెల్యేకు విన్నవించారు.ఎమ్మెల్యే వెంటనే అధికారులను, సర్పంచును అడుగగా సర్పంచ్ కలుగజేసుకొని చేసిన పనులకే బిల్లులు ఇంతవరకు రాలేదని అన్నారు.ఈ విషయంపై ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయవద్దని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్యను పరిష్కరించి వెంటనే గ్రామంలో మంచి నీరు అందిచాలని అధికారులను ఆదేశించారు.ఈ విషయంలో ఇరువురి మధ్య మాటా మాటా పెరిగింది.పోలీసులు కలుగ జేసుకొని సర్దిచెప్పగా గొడవ సద్దుమణిగింది..

## మండలంలో ఘనంగా విద్యా దినోత్సవం

### -ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయులు

అశ్వాపురం,జూన్20,ప్రభాతవార్త.



రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానో పాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపా ధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రసంగాన్ని విద్యార్థులకు చదివి వినిపించారు.మన ఊరు-మన బడి కార్యక్రమంతో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు.మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవానికి సర్పంచ్ కోడి కృష్ణవేణి ముఖ్య అతిథిగా హాజరై 8,9,10వ తరగతి విద్యార్థులకు డిజిటల్ ఫ్లాట్ పానెల్ టీవీలను ప్రారంభించి హరితహారం గురించి వివరించారు.వీటి ద్వారా విద్యార్థులకు ఎలాంటి సందేహాలున్నా చిత్రరూపంలో ప్రదర్శించి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు,యూనిఫామ్ అందజేశారు. పదవ తరగతిలో 9.5జిపిఎ తో టాపర్గా నిలిచిన సీతారామపురంకు చెందిన శ్రావ్యకు నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం ఉపాధ్యక్షులు కమటం సురేష్ 2వేల రూపాయలు,మాజీ సర్పంచ్ సర్గం బాలనర్సయ్య వెయ్యి రూపాయలు,గు ్రం చెన్నయ్య వెయ్యి రూపాయలు అందజేశారు. ఎస్ఎంసీ కో ఆప్షన్సభ్యులు కమటం వెంకన్న, ప్రధానోపాధ్యాయులు ప్రేమ్సాగర్, పాల్గొన్నారు.

## సింగరేణి జీఎం(ఓసీపీ) గోపాలకృష్ణమూర్తికి ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:



సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియా జీఎం ఆఫీస్లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఏరియా అధికారుల ఆధ్వర్యంలో జీఎం(ఓసీపీ) వై.గోపాలకృష్ణ మూర్తిని ఘనంగా సన్మానించారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈనెల 30న పదవి విరమణ పొందనున్న సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో ఏరియా అధికారులు జీఎం(ఓసీపీ) వై.గోపాలకృష్ణ మూర్తిని పూలమాల, శాలువాలో సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు జీ. నాగేశ్వరరావు, డి. వెంకటేశ్వర్లు, యం. నర్సిరెడ్డి, సలగల రమేష్, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాచారి, వెంకటరమణ, వెంకట్రావు, శ్రీనివాసమూర్తి, మధునాయక్, షబ్బీరుద్దీన్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యాదినోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:

మణుగూరు మండలంలో అన్ని విద్యాసంస్థల్లో పాఠశాల నుంచి, అన్ని రకాల కళాశాలల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెలంగాణ విద్యాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయా విద్యాసంస్థల్లో పతాక వందనం చేసి అనంతరం సమావేశాలు నిర్వహించారు. విద్యా రంగంలో తెలంగాణ సాధించిన విజయాలను వివరించారు. మన ఊరు మన బడి పాఠశాలను ప్రారంభించారు. పిల్లలకు వ్యాసరచన, చిత్రలేఖన, పాటల పోటీలు వంటి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మామిడి తోరణాలతో, పూలతో అందంగా పాఠశాలను అలంకరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఇరిగేషన్ డీఈ బర్ల రమేష్బాబు, ఎంపీడీవో కె.చంద్రమౌళీ, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం

**- విద్యా దినోత్సవంలో ఎమ్మెల్యే, కలెక్టర్**

ఇల్లెందు, ప్రభాతవార్త :

అందరికీ విద్య అందించాలన్న భావంతో విద్యా వ్యవస్థను రాష్ట్రంలో మరింత బలోపేతం చేశారని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన విద్యా దినోత్సవం ఇల్లెందు మండల పరిధిలోని సంజీవ్‌నగర్ గ్రామ పంచాయతీ ఎంపీపీఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మన ఊరు, మన బడి క్యాక్రమంలో భాగంగా రూ.35.39 లక్షలతో నిర్మించిన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి నాణ్యమైన ఉచిత విద్యను అందించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు



వెళ్తుందన్నారు. రష్ట్రంలో ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.7,289 కోట్లు మంజూరీ చేశారని పాఠశాలల్లో 12 రకాల మౌలిక వసతులు మరమ్మతుల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేశారని వివరించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో పోటీపడే విధంగా ఉండాలని ప్రవేటు కార్పోరేట్ స్కూళ్లలో ఎలాంటి వసతులు ఉంటాయో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అలాంటి వసతులు ఉండాలన్న ఉద్దేశ్యంతో మన ఊరు, మన బడి కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, స్థానిక సర్పంచి, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతి గోడ పత్రికల ఆవిష్కరణ

ఇల్లెందు, ప్రభాతవార్త :



ప్రజాపంథా మార్గ నిర్దేశకుడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డీవీ కృష్ణ ఆశయాలను కొనసాగించే విధంగా విప్లవ శ్రేణులు కృషి చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాయల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, చంద్ర అరుణలు అన్నారు. ఇల్లెందు పట్టణంలోని ఎల్లన్న మెమోరియల్ ట్రస్ట్ భవనంలో మంగళవారం ప్రజాపంథా ఆధ్వర్యంలో డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడ పత్రికల్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాన్ని లెక్కచేయకుండా రాజీనామా చేసి విప్లవోద్యమంలోకి వచ్చారని, అరుదైన విప్లవోద్యమ నాయకులలో అత్యంత నీతి నిజాయితీ నిబద్ధతతో తన జీవితాంతం విప్లవోద్యమం కోసం అవిశ్రాంతంగా కృషిచేసిన ప్రజా నాయకుడని తెలిపారు. సిరిసిల్ల రైతాంగ పోరాటానికి మూల బిందువుగా ఉన్న నిమ్మపల్లి పోరాటానికి నాయకత్వం వహించి నిజాంబాద్ నుంచి గడ్కోల్ నడిచి వెళ్లి అక్కడి దళజతుల భూమి కోసం పోరాటాలు చేశారని తెలిపారు. నాయకులు నాయిని రాజు, షేక్ యాకూబ్ షావలి, పూనెం కుమార్, రేస్ బోసు, ఈసం శంకర్, బుర్ర వెంకన్న, యదళ్లపల్లి సావిత్రి, వాంకుడోత్ అజయ్, డీవీబి చారి, శాంతారావు, గంగాధర భాస్కర్, బుర్ర రాఘవులు, రామ్మూర్తి గొగ్గెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సేవా అధ్యక్షురాలు నిమ్మీ ఆనంద్

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియా సింగరేణి ఎంప్లాయిస్ వైఫ్స్ అసోసియేషన్ (సేవా) అధ్యక్షురాలిగా నిమ్మీ ఆనందర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇల్లెందు 24 ఏరియాలోని వైసీవోఏ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై కొత్తగూడెం ఏరియాకు వెళ్లిన మాజీ సేవా అధ్యక్షురాలు జి.మధురవాణిని సభ్యులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆమెను పూలగుచ్చం ఇచ్చి శాలువా, జ్ఞాపికతలో సత్కరించారు. సేవా సమితి ద్వారా ఓసీ పరిసర ప్రాంత మహిళలకు ఉపాధి కల్పించడంలో మధురవాణి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు నిమ్మీ ఆనంద్ మాట్లాడుతూ జేకే ఓసీ ప్రభావిత గ్రామ మహిళలకు, పురుషులకు సింగరేణి సేవా సమితి ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, అర్హులైన వారు స్వయం ఉపాధి పొందేందుకు జీఎం కార్యాలయంలోని సేవా సమితి కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీవైపీఎం శ్రీహరి, సేవా సమితి సమన్వయ అధికారి కె.సాయిస్వరూప్, సేవా కార్యదర్శి విజయ, సేవా సమితి కోఆర్డినేటర్ కోట సాంబయ్య, కిశోర్, సేవా సభ్యులు కోమలి, సంధ్యారాణి, ఆశ, సుప్రియలు పాల్గొన్నారు.

## చల్లసముద్రంలో పౌర పఠన మందిరం ప్రారంభం

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మండల పరిధిలోని చల్లసముద్రం గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రీడింగ్ రూమ్ లైబ్రరీని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియలు మంగళవారం ప్రారంభించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరు మండలాల్లో ఏర్పాట చేసిన విధంగా ఇల్లెందు మండలంలో కూడా ఏర్పాటు చేసినట్లు దిండిగాల తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి తాటి చుక్కమ్మ, ఎంపీడీవో బాలరాజు, తహసిల్దార్ కృష్ణవేణి, ప్రత్యేకధికారి మరియన్న, బండారు శ్రీనివాస్, వెంకన్న, రాము, పాషా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## నూతన జీఎంను కలిసిన ఏఐటీయూసీ బృందం

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లెందు ఏరియా నూతనంగా జీఎంగా బాధ్యతలు స్వీకరించిన జాన్ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ప్రతినిధి బృందం శాలువా, పూలమాలతో సత్కరించారు. జేకే ఓసీ ప్రాజెక్టును త్వరితగతిన ప్రారంభించాలని కార్మికుల సమస్యల పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అధనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, ఉపాధ్యక్షులు ఎస్వీ రమణ, బ్రాంచి సహాయ కార్యదర్శి సాయిరి రాజేశ్వరరావు, పిట్ కార్యదర్శులు ఎండీ నజీర్ అహ్మద్, కె.సుందర్, మంచాల వెంకటేశ్వర్లు, కరుణ శంకర్, లచ్చిరామ్, కృష్ణ, సంజీవచారి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓసిలో పర్యటించిన జీఎం

టేకులపల్లి, ప్రభాతవార్త:



ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఉపరితల గనిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కోయగూడెం ఉపరితలగనిలోని అధికారులు, ఉద్యోగులు శాలువతో సత్కరించి పుష్పగుచ్చంతో సత్కరించారు. ఆనంతరం ఓసి పని స్థలాలను పరిశీలించి రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకంములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, ఉపరితల గనుల్లో ఎండా తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు రక్షణపరమైన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. మైన్ మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్టు ఇంజనీర్ శివశంకర్, సెప్టే ఆఫీసర్ రాజు, అధికారులు బ్రహ్మం, రవికుమార్, ఆశోక్, నాగశేషు పాల్గొన్నారు.

## ఉపా కేసుల్ని విరమించాలని ఇల్లెందులో ప్రదర్శన

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంధ్యతో పాటు 152 మందిపై ములుగు పోలీసులు పెట్టిన ఉపా కేసులను ఎత్తివేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ, పీవోడబ్ల్యూ, పీవైఎల్, ఆధ్వర్యంలో ఇల్లెందులో మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కొండపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.సీతారామయ్య, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల రమేష్, పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు బయ్యా శారదలు మాట్లాడుతూ ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు 2022లో ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు పలువురు నాయకులపై పెట్టిన ఉపా కేసుల్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కేసు బహిర్గతం కావడంతో మేథావులు, రాజకీయ పక్షాల నిరసనతో హరగోపాల్‌తో పాటు ఆరుగురిపైన కేసు ఎత్తివేశారని, సంధ్యతో పాటు మిగతా వారిపై కూడా కుట్రపూరిత కేసుల్ని విరమించాలని డిమాండ్ చేశారు. సంధ్య, విమలలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విషయం ముఖ్యమంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు బయ్యా వరప్రసాద్, పి.లింగన్న, రాజు, రావూరు ఉమామహేశ్వరరావు, ఉపేందర్, కాంతారావులు పాల్గొన్నారు.






# కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యను అందించడమే ధ్యేయం

మా ఊరు - మాబడి పాఠశాల

## ప్రారంభోత్సవ సభలో ఎంఎల్ఏ మెచ్చా

దమ్మపేటరూరల్,జూన్ 20 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యాదినోత్సవ సంబరాలు మంగళవారం స్థానిక అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల పరిదిలోని జగ్గారం ప్రాథమిక పాఠశాలను, పాకలగూడెం పాఠశాలలను ప్రారంభించారు. దాదాపుగా ఒక్కొక్క పాఠశాలకు 30 లక్షల వ్యవయంతో అధునాతన వసతులను ప్రభుత్వం సమకూర్చిందని, అందుకే కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యను గిరిజనులకు, ఇతర మారుమూల పల్లె ప్రాంతాల వాసులకు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఏ మెచ్చా ఈ సందర్భంగా ఏర్పాటు చేసినసభలో తెలిపారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే లైబ్రరీ, బాల బాలికలకు వేర్వేరుగా మూత్రశాలలు, నీటి సౌకర్యం కొరకు



త్రాగునీటి బోరు, వాటికి స్టెయిన్‌లెస్‌స్టీల్ పంపులు, మోటార్లు, పాఠశాల ఆవరణలో గ్రీనరీ, ఆటస్థలం, అధునాతన డబుల్ బెంచ్‌లు , గ్రీన్ బోర్డు, పాఠశాల చుట్టూ ప్రహరీ వంటి అధునాతన సౌకర్యాలతో పాటుగా మధ్యాహ్న భోజన సమయంలో క్రమబద్దీకరించిన నాణ్యత కలిగిన మెనూ అందిస్తుందన్నారు. వాకింగ్ కోసం పార్కింగ్ టైల్స్ ఏర్పాటు చేయడంతో విద్యార్దులకు మట్టి అంటే అవకాశం లేదన్నారు. విద్యార్దులకు పాఠ్యపుస్తకాలు స్కూల్ బ్యాగ్స్ అందించారు. పాకలగూడెం లో ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సంతృప్తివ్యక్తం చేశారు. ఇరిగేషన్ డిఇ సురేష్ కుమార్, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, యంఇవో కీసరి లక్ష్మీ, స్థానిక సర్పంచ్ లు కుర్సం ముత్తమ్మ, కొర్సా సాగర్, యంపిటిసిలు, స్థానిక ప్రజా ప్రతినిధులు యువ నాయకులు పైడి సాయికుమార్, దమ్మపేట ఉపసర్పంచ్ దారా యుగంధర్ , దొడ్డాకుల రాజేశ్వరరావు, పాఠశాల ల ప్రధానొపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్కెలగండిలో విద్యా దినోత్సవ వేడుకలు

## విద్యార్థులో భారీ ర్యాలీ

దమ్మపేట, జూన్ 20 ప్రభాతవార్త:



మండల పరిధిలోని పార్కెలగండిలో గల ఆశ్రమ గిరిజన గురుకుల పాఠశాలలో మంగళవారం విద్యా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో ప్రభుత్వ విద్య ఆవశ్యకతను తెలుపుతూ ఏర్పాటు చేసిన ర్యాలీని జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపిపి సోయం ప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు ఉచితంగా ఏర్పాటు చేసిన నోట్ బుక్స్, స్కూల్ బాగ్స్, ఏకరూప దుస్తులు, ట్రంకు పెట్టె మొదలైన వస్తువులను అతిధుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. అదే విధంగా 2022-23 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను హెచ్‌ఎం బి ధర్మను సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగేశ్వరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామంలో దోమల మందు పిచికారీ

దమ్మపేట, జూన్ 20 ప్రభాతవార్త:



మండలంలోని పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గవర్నర్ దత్తత గ్రామమైన పూసుకుంట, కట్కూరు గ్రామాల్లో మొదటి విడత దోమల మందు పిచికారీని ప్రారంభించారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఉమ్మల దుర్గ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఏజెన్సీలో మొదటి విడత దోమల మందు పిచికారీ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్‌లు డాక్టర్ స్పందన, డాక్టర్ గొంది వెంకటేశ్వర్లు, డాక్టర్ సంధ్యారాణి, సబ్‌యూనిట్ అధికారి అజ్మీరా వెంకటేశ్వరావు, మలేరియా విజయరెడ్డి, జె సత్యనారాయణ, బసీరుద్దీన్, ఆర్జా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

అశ్వారావుపేట రూరల్, జూన్ 20 ప్రభాతవార్త: స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నేడు(బుధవారం) మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణలు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో మండలంలోని ఊట్లపల్లి పంచాయతీలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా అన్ని హంగులతో ముస్తాబైన పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించనున్నారని తెలిపారు. అనంతరం పేరాయిగూడెం బిసి కాలనీలోని పాఠశాల భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని కావున మండల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# మైనార్టీ పాఠశాలలో విద్యాదినోత్సవ వేడుక


అశ్వారావుపేట టౌన్, జూన్ 20 ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటలో మైనార్టీ పాఠశాలలో మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో ఉత్తమ జిపిఎ సాధించిన విద్యార్థులను అతిథుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అదే విధంగా జాతీయ స్థాయి చెస్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 7వ తరగతి విద్యార్థినిని రషితను ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, కోఆప్షన్‌సభ్యుడు ఎస్‌కె పాషా, బిఆర్ఎస్ నాయకులు ముబారక్ బాబ, యుఎస్ ప్రకాషరావు, ప్రిన్సిపాల్ సంగీత, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్దులకు స్కూల్ బ్యాగ్స్ వితరణ

దమ్మపేటరూరల్,జూన్ 20 ప్రభాతవార్త :



ఇరిగేషన్ జెఇ గా విధులు నిర్వహిస్తున్న కె.శ్రీకుమార్ విద్యార్దుల పట్ల తన ఉధారతను చాటుకున్నారు. తాను జగ్గారం, పాకలగూడెం పాఠశాలలకు జెఇ గా మన ఊరు మనబడి కార్యక్రమానికి అభివృద్ధి పనులు పర్యవేక్షణ చేయడానికి గాను గత కొంతకాలంగా అక్కడి విద్యార్దులతో మమేకం అయ్యారు. ఈ క్రమంలో విద్యార్దులు పాఠ్యపుస్తకాలను భద్రపరుచుకొనే తీరు శ్రీకుమార్ ను కలచివేసింది. దీంతో ఆయా పాఠశాలల్లో విద్యార్దులకు స్కూల్ బ్యాగ్స్ అందించాలనే సంకల్పంతో ఎంఎల్ఏ ద్వారా మంగళవారం అందించారు. దాదాపుగా 100 మంది విద్యార్దులకు తన స్వంత ఖర్చులతో ఈ బ్యాగులు అందించినట్లు తెలిపారు. ఇందుకు ఇరిగేషన్ డిఇ సురేష్ కుమార్ తో పాటుగా సహ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆశ్రమ విద్యార్దులకు ట్రంక్‌బాక్సులు పంపిణీ

దమ్మపేటరూరల్,జూన్ 20 ప్రభాతవార్త :



స్థానిక మండల పరిదిలోని పార్కలగండి ఆశ్రమ పాఠశాలలో మంగళవారం విద్యార్దులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్రంక్ బాక్సులు, నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలను జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు అందించారు. ఈ సందర్భంగా గత విద్యాసంవత్సరంలో 100శాతం విద్యార్దులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విషయమై పాఠశాల ప్రధానొపాధ్యాయుడు బి.ధర్మా ను శాలువాతో సత్కరించారు. అనంతరం విద్యాదీవస్ కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్దులు చదవాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యంఇవో లక్ష్మీ, పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక సర్పంచ్, యంపిటిసిలు, మాజీ ఎయంసి చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, ఉపాధ్యాయులు గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

# మండలవ్యాప్తంగా ఘనంగా విద్యా దినోత్సవం

అన్నపురెడ్డిపల్లి, జూన్ 20 , ప్రభాతవార్త తెలంగాణా ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే గ్రామాలలో ర్యాలీతో పాటు ప్రభుత్వ పాఠశాలల వైభవాన్ని తెలిపే విధంగా విద్యార్థులచే నినాదాలు చేయించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో యంపిపి లలిత, జడ్పీటిసి లాలమ్మలు ప్రభుత్వం నుండి మంజూరయిన ఏకరూప దుస్తులు, పుస్తకాలను విద్యార్థినిలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్దుల క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమాలలో పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# అధికారులూ.. మా గోడు పట్టించుకోరూ..

## -ఇదెక్కడి గోస ..? -మహిళల ఆగ్రహం-స్పందించిన ఎంపివో





**కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 20**

కొన్ని రోజులుగా మురికి దుర్వాసన, మురుగు కాల్వ నీరు, మంచినీటి పైపులైనఖ్‌తో కలవటంతోపాటు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మా గోడు ఎవరూ పట్టించుకోరా అని కారేపల్లి పంచాయతీ 11వ వార్డు మహిళలు మంగళవారం పంచాయతీ కారా ్యలయం ఎదుట తమ నిరసనను తెలిపి ఆ వార్డు ప్రాంతాన్ని, డ్రైనేజీ దుస్తితిని తెలిపారు. విలేకరులు, వార్డు సభ్యురాలు ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించి ఆ ప్రాంత వాసులు పడుతున్న ఇబ్బందులను సంబందిత ఎంపివోకు తెలియజేసిన క్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎంపివో, పంచాయతీ సిబ్బంది స్పందించి తక్షణమే చర్యలు చపట్టిన వైనమిది.దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామ పంచాయతీల అంతర్‌డ్రైనేజీలు అధ్వాన్నంగా ఉండటంతో 11వ వార్డులో మురికినీరు నిల్వ ఉండటంతోపాటు సైడ్ డ్రైన్ బ్లాక్ కావడం ఇబ్బందికరంగా మారింది. దీనికి తోడు ఆ ప్రాంతాలలో నివసించే ప్రజలకు మంచినీటి కోసం వేసిన పైనులైను డ్రైన్‌లోనే ఉండటం మురికినీరు పూర్తిగా నిండుకుని ఆ పైపులోకి వస్తుండటంతో ఈ ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై 11వ వార్డు సభ్యులకు విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకోలేదని మహిళలు ఆవేశం వ్యక్తం చేసారు. తాగునీరు కలుషితం అవుతున్న విషయాన్ని పరిష్కరించాలని పంచాయతీ రాజ్ కారా ్యలయం వద్ద ఆందోళనకు దిగారు. ఎంపివో శ్రీనివాసరావుకు అందించగా తక్షణమే డ్రైయిన్‌లో మంచినీటి పైపులైన్ తొలగించి సిమెంటు రోడ్డు పక్కన ఏర్పాటుచసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శిని ఆదేశించి పంచాయతీ సిబ్బందితో డ్రైయిన్ పూడిక పనులను చేపట్టారు.ప్రజలకు ఇబ్బందులు కాకుండా నీటి సమస్య తలెత్తకుండా ఈ ప్రాంత వాసులకు వాటర్ టాంక్ ద్వారా నీటి సరఫరా జరిగేలా చూడాలని కార్యదర్శిని ఎంపివో ఆదేశించారు.

## దాసాంజనేయ ఆలయం వద్ద మదన్‌లాల్ పూజలు




**వైరా,జూన్20,ప్రభాతవార్త:**

వైరా రిజర్వాయర్ అలుగుల వద్ద ఉన్న పురాతన ప్రఖ్యాతిగాంచిన దాసాంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పూజా కార్యక్రమంలో పాల్గొనానరు. మదన్‌లాల్‌కు ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు ఆదిత్య సాంప్రదాయబద్ధంగా, వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో భక్తులతో కలిసి మదన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చావా శ్రీనివాసరావు, సభ్యులు చింతనిప్పు వెంకటయ్య, అన్నదాత వెంకటేశ్వరరావు, ఊరుకొండ వెంకటేశ్వరరావు, హరి రమేష్, కౌన్సిలర్ మాదినేని సునీత, తన్నీరు జ్యోతి, చోడే శ్రీలత, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, బండారుపల్లి రవి, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, తన్నీరు నాగేశ్వరరావు, మేడూరి రామారావు, నల్లబోలు వెంకటరెడ్డి, తన్నీరు కిషోర్, ఆదూరి ప్రేమ్‌కుమార్, మన్నేపల్లి ప్రదీప్, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మేదరమెట్ల రాము, గుజ్జర్లపూడి దేవరాజు, యంద్రాతి గోపాలరావు, చోడే రమేష్, పారుపల్లి నాగం, ముత్తమాల జయరాజు, మొుల దుర్గా, విలాసాగరం నరేష్, కారుకొండ బోస్, నల్లమోతు లక్ష్మీనారాయణ, తోటకూర వీరబాబు, నల్లగొండ నాని, మడుపల్లి క్రిష్ణ, రంగా సత్యనారాయణ, ఓంకార్, ఆలయ కమిటీ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా 7,8 వార్డుల్లో పర్యటించిన మదన్‌లాల్



**వైరా,జూన్20,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 7,8 వార్డుల్లో మంగళవారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరిని పలకరిస్తూ పర్యటించిన మదన్‌లాల్ అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించారు. 8వ వార్డులో అశోక్‌కు కాలు విరిగిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి అశోక్‌ను పరామర్శించారు. 8వ వార్డులో యంద్రాతి గోపాలరావు ఇంటి వదనద తేనేటి విందులో మదన్‌లాల్ పాల్గొన్నారు. వార్డుల్లో ప్రతిఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ వారి వద్దకు వెళ్లి కలిసి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల మదన్‌లాల్ మాట్లాడుతూ కెసిఆర్ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులు పడ్డాం, కాని తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ సారథనయంలో సంక్షేమ పథకాలు అమలు అంటే కేరాఫ్ తెలంగాణ రాష్ట్రం అని పలు రాష్ట్రాల ప్రజలు చెప్పుకుంటున్నారని అన్నారు. మదన్‌లాల్‌కు ప్రతిఒక్కరూ ఇంటి బయటకు వచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తన్నీరు నాగేశ్వరరావు, యంద్రాతి గోపాలరావు, యంద్రాతి ఉపేందర్, రవీందర్, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, తన్నీరు జ్యోతి, తాతా నిర్మల, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మేడూరి రామారావు, నల్లబోలు వెంకటరెడ్డి, తన్నీరు కిషోర్, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మేదరమెట్ల రాము, గుజ్జర్లపూడి దేవరాజు, మొుల దుర్గా, కారుకొండ బోస్, నల్లమోతు లక్ష్మీనారాయణ, తోటకూర వీరబాబు, నల్లగొండ నాని తదితరులు పాల్గొన్నారు.

## జేసిబి తగిలి రైతు దుర్మరణం

**వైరా, జూన్20, ప్రభాతవార్త:** సోమవరం సమీపంలో వుయ్యూరు నర్సింహారావు(70)అనే రైతు తనకున్న రెండకరాలు వ్యవసాయ భూమిలో కూరగాయలు సాగు చేస్తున్నాడు. రిజర్వాయర్ కుడి కాల్వ మరమ్మత్తుల నేపధ్యంలో జేసిబితో పనులు చేస్తుండగా, ప్రమాదవశాత్తు జేసిబి టైర్ తగిలి నర్సింహారావు తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనను ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠ్య పుస్తకాలు అందజేత

వైరా బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలు సందర్భంగా వైరా బాలికల పాఠశాల నందు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బహుమతులు మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, వుంద్రు శ్యామ్‌బాబు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శాంతకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యా దినోత్సవం

**వైరా,జూన్20,ప్రభాతవార్త:**

మంగళవారం విద్యా దినోత్సవం ఘనంగా వైరా టిఎస్ఆర్‌డబ్ల్యూఎస్ స్కూల్ నందు జరిగింది. 10వ వార్డు కౌన్సిలర్ కర్నాటి నందిని, 11వ వార్డు కౌన్సిలర్ దారెల్లి పవిత్రకుమారి హాజరయ్యారు. జాతీయ పతాకావిష్కరణ తర్వాత ప్రిన్సిపాల్ రత్నమాల అధ్యక్షతన జరిగిన సమావేశంలో కౌన్సిలర్ కర్నాటి నందిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేకమైన మార్పులను కెసిఆర్ నాయకత్వంలోని తీసుకు వచ్చిందని, బిసి, ఎస్టీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్‌లలో సన్నబియ్యం, పౌష్టికాహారం అందిస్తూ అత్యుత్తమ నాణ్యమైన విద్యను విద్యార్థిని, విద్యార్థులకు అందిస్తున్నారని, విద్యార్థులు కూడా అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నారని ఆమె అన్నారు. అనంతరం స్కూల్ నందు జరిగిన విద్యార్థులు నిర్వహించిన ఎగ్జిబ్యూషన్‌ను వారు పరిశీలించి ప్రతిభ చూపిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కుసుమ, స్వప్నతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యా దినోత్సవ వేడుకలు



**కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 20**

కారేపల్లిలో గల తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల ,వైరా గర్ ్ల్స-1లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా విద్యాదినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శైలజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్దులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసారు. అదేవిధంగా ఇంటర్, పదో తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాదించిన విద్యార్దులను సన్మానించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో అందజేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఇతర వస్తువులను విద్యార్దులకు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్దులు పది, ఇంటర్ ఫలితాల్లో మంచి ప్రతిభను కనబరుస్తూ ఉత్తమ ర్యాంకులు సాధించటం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్దులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ



**కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 20**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యుపిఎస్ కొత్త కమలాపురంలో మంగళవారం విద్యాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు పాఠశాల విద్యార్దులతో బారీ ర్యాలీ నిర్వహించి పతాకావిష్కరణ చేసారు. ఈ సందర్బంగా విద్యార్దులకు ఎంపిటిసి దారావత పాండ్యానాయక్, విద్యాకమిటి చైర్మన్ ద్వారా ఏకరూప దుస్తులను పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఎంపిటసి మాట్లాడుతూ కార్పోరేట్ స్థాయి విద్యను నేడు ప్రభుత్వ పాఠశాలల్లో లబిస్తుందని వివరించారు. తప్పనిసరిగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ వై స్వాతి, పంచాయతీ కార్యదర్శి నర్మద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరెడ్డి, ఎం రాములు, ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత స్థానం : ఎంపిడివో

**కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 20**



నేటి సమాజంలో విద్యతోనే విద్యార్దులు ఉన్నత స్తానం పొందవచ్చని ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు. కారేపల్లిలో కస్తూరిబా విద్యాలయంలో విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన వి.ప్రతిభ, ఇంటర్ ఫలితాలలో కె మాన్విత, ప్రమీల, భాను, విజయలక్ష్మీలను ఈ సందర్బంగా సన్మానించారు. అదేవిధంగా విద్యార్దులకు ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేసారు. ఈ సందర్బంగా ఎంపిడివో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం మౌలిక వసతులను కల్పిస్తుందని అన్నారు. నేడు గ్రామీణ ప్రాంతాల విద్యార్దులే వివిధ పోటీ పరీక్షలలో మంచి ప్రతిభను కనబరుస్తున్నట్లు చెప్పారు. విద్యార్దులకు విద్యతోపాటు సమాజ సేవ అలవడిలా సిబ్బంది నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడతో జగన్ కస్తూరిబా ప్రత్యేక అధికారిణి ఝాన్సీ సౌజన్య ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం మన ఊరు - మన బడి

పెనుబల్లి, జూన్ 20, (ప్రభాతవార్త)

దేశానికే ఆదర్శం మన ఊరు – మన బడి కార్యక్రమం అని, అందరికీ మెరుగైన, నాణ్యతమైన విద్య అందించాలనేదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం అని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన ఊరు – మన బడి కార్యక్రమాన్ని మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా గొప్ప పాఠశాలను ప్రారంభించే అవకాశం పొందినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు – మన బడి పథకం పెట్టి తెలంగాణలో ఈ రోజు విద్యా దినోత్సవం జరుపుతూ ప్రభుత్వ రంగంలో ఉన్న 30 వేల పాఠశాలల్లో 10 వేల పాఠశాలలకి రూ. 7.5 కోట్లు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పాఠశాలలకి కావాల్సిన 12, 13 రకాల మౌలిక సదుపాయాలను గుర్తించి వాటన్నింటిని పూర్తి చేయటం, ఈ పాఠశాలని ఇంత అందంగా తయారుచేయటం ఇంతకి మించిన ఉదాహరణ ఏది అని అన్నారు. ఈ



కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, భూక్య ప్రసాద్, వంగా నిరంజన్ గౌడ్, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ఎంపిపి లక్కినేని అలేఖ్య వినీల్ కుమార్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, టీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లిలో...

మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో మన ఊరు – మన బడి కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ రోజు నుండి పాఠశాలకు ప్రతి విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని చెప్పి కార్యక్రమం తీసుకుని మన తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఉన్నత ప్రమాణం నెలకొల్పటం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం ఏప్రిల్ నెలలోనే మనకి కావాల్సిన



పాఠ్యపుస్తకాలు ఇచ్చి, యూనిఫామ్ కూడా ఇచ్చి, ప్రభుత్వ పాఠశాల ఒక ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే విధంగా తెలంగాణ ప్రభుత్వం దృష్టిపెట్టిందన్నారు. పునాది నుండి పై కప్పు వరకు సర్కారు బడి బలోపేతం, మన ఊరు – మన బడి, మన బస్తీ – మన బడి ఆశయం అందరికీ మెరుగైన విద్య అందించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పానికి నిదర్శనం ఈ పథకం అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎండిఓ మహాలక్ష్మి, గ్రామ సర్పంచ్ తిరుమలశెట్టి నాగదాసు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, స్థానిక ఎంపిటిసి కృష్ణ, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల ఎంపిపి లక్కినేని అలేఖ్యా వినీల్‌కుమార్, గ్రామ ప్రజలు, టీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దిన తెలంగాణ ప్రభుత్వం

కల్లూరు, జూన్ 20, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా కల్లూరు మండలం ముచ్చవరం, కల్లూరు, నారాయణపురం గ్రామాల్లో మంగళవారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మన ఊరు – మన బడి కార్యక్రమాలను ప్రారంభించారు. ఆయా పంచాయితీల్లో గ్రామస్తులు, విద్యార్థులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకి ఘన స్వాగతం పలికారు. మన ఊరు – మన బడి కార్యక్రమంలో అభివృద్ధి పరిచిన తరగతి గదులను ప్రారంభించి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, నోట్ బుక్స్‌ను, యూనిఫామ్‌ను పంపిణీ చేసి, విద్యా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన విద్యార్థులకు ఉదయం పూట రాగి జావా అందజేశారు. విద్యా వ్యాప్తికి ప్రైవేట్ విద్యా



సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాలను సాంకేతికంగా తీర్చిదిద్దిన తీరును, సీఎం కేసీఆర్ విశేష కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ వనమా వాసు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, ఎంపిపి బీరవల్లి రఘు, రై.స.స ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, కొర్లగూడెం సొసైటి చైర్మన్ కీసర వెంకటేశ్వర్‌రెడ్డి, జట్పి మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, బీఆర్ఎస్ మండల



యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్‌లు గంగవరపు శ్రీనివాసరావు, రావి సూర్యనారాయణ, భైరెడ్డి నర్సింహారెడ్డి, భూక్యా మాన్‌సింగ్, అంకిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మేకల కృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సిహెచ్. కిరణ్, కంభంపాటి పుల్లారావు, పసుపులేటి శ్రీనివాసరావు, బివి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు కళకళ... ప్రైవేట్ పాఠశాలలు వెల వెల..

నేరేడుచర్లటౌన్ జూన్ 20 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ పాఠశాల విద్యా ర్థులకు సమకూరుస్తున్న సౌకర్యాలు, వ సతులతో ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతుండగా ప్రైవేట్ పాఠశాలలు వెల వెలబోతున్నాయని శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మున్సి పాల్టీపరిధి లోని రామాపురం బిసి గురుకుల పాఠశాలలో వి ద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేసి మండలం లోని కల్లూరు గ్రామంలో రూ.15లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, పాఠశాలలో మన ఊరు, మనబడి కార్యక్రమంలోభాగంగా రూ.22.50లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిపాలించుకోలేరని, విద్యుత్, నీళ్ళ, ఉద్యోగ సమస్యలు మరింత ఉత్పన్నమవుతాయని ఆరోపించిన వారు నేడు ముక్కున వేలేసుకోనే విధంగా పరిపాలన కొనసాగుతుందన్నారు.



హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 11 జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి వసతి, డిజిటల్ క్లాసులు, నైపుణ్యం గల ఉపాధ్యాయులు, మెరుగైన మధ్యాహ్న భోజనం, నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, దుస్తులు తదితరాలు అందించ దంతో విద్యార్థులందరు పాఠశాలలవైపు మొగ్గ చూపుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వ పాఠ శాలల్లో చేరాలంటేనే ఆసక్తి చూపేవారు కాదని అన్నారు. పాఠశాలలో మొక్కలు నాటారు. మొదట ఎమ్మెల్యేకు ఎన్‌సిసి విద్యార్థులు



బ్యాండ్‌మేళంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం , వైస్ ఎంపిపి తాళ్లూరు లక్ష్మీనారాయణ, దొండపాటి అప్పిరెడ్డి, వ నాగండ్ల శ్రీధర్, సోమగాని మురళి, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మండల విద్యాధికారి శత్రునాయక్, ఎండివో శంకరయ్య, కమీషనర్ శ్రీనివాసరెడ్డి, అనంతు శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, నాగవేణి, షేక్ బాషా, వెంక టప్పయ్య పాల్గొన్నారు.




## రైతాంగాన్ని ఆదుకోవాలి

పెనుబల్లి రూరల్, జూన్ 20, (ప్రభాతవార్త):

ఖరీఫ్ సీజన్‌లో రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందించాలని మండల అఖిలభారత ప్రగతి శీల రైతు సంఘం నాయకులు పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయం యూడీసీకి మంగళవారం వినతిపత్రం అందేశారు. రైతు బంధుతో పాటు సాగుకు అవసరమైన అన్ని రకాల వ్యవసాయ ఉపకరణలు అందించాలని కోరారు. పంట రుణాలను పూర్తిగా రద్దు చేసి కొత్త రుణాలను అందజేయాలని డిమాండ్ చేశారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను ఉచితంగా అందిచాలని కోరారు. ప్రధానంగా మార్కెట్‌లోకి వస్తున్న నకిలీ విత్తనాలను అరికడుతూ విక్రయాలపై నిఘా పెంచాలని కోరారు. సమగ్ర పంటల భీమాను అన్ని రకాల పంటలకు వర్తింప జేయాలని, కౌలు రైతులకు ప్రభుత్వ పరంగా లభించే అన్ని సబ్సీడీలను అందించాలని కోరారు. పోడు సాగు చేస్తున్న గిరిజన రైతులందరికీ హక్కు పత్రాలు అందిదిచ రైతు బంధు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ అధ్యక్షులు కట్ల ప్రసాద్, వల్లెబోయిన వెంకటేశ్వరరావు, కంచర్ల నాగయ్య, కన్నె పోగు నాగయ్య, సీపీఐ ఎంఎల్ ప్రజా పంతా మండల కార్యదర్శి బీరెల్లి లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన పోడు భూమిదారులు



కల్లూరు, జూన్ 20, (ప్రభాతవార్త)

కల్లూరులోని ఆర్డిఓ కార్యాలయంలో ఏన్కూరు మండలం నాచారం గ్రామ గిరిజనులు మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో కలెక్టర్ విపి. గౌతమ్‌ను కలుసుకోగా గిరిజనులను తన వద్దకు పిలిచి సమస్య అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గిరిజనులు పాయం వెంకటలక్ష్మి, నాగరాజు, గోపయ్య, కౌశల్య, గౌరమ్మ, లక్ష్మి, నగేష్‌లతో కలెక్టర్ మాట్లాడుతూ తమ గ్రామంలో పోడు భూములకు చెందిన 32 మంది రైతులకు గాను 15 మందికే పట్టాలు ఇచ్చారని మిగిలిన వారికి పట్టాలు ఇవ్వలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ విషయమై కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతగా 15 మందికి పట్టాలు జారీచేశామని రెండో విడత మిగిలిన వారికి కూడా పట్టాలు ఇవ్వనున్నట్లు గిరిజనులకు వివరించారు. ఈ సందర్భంగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ తదితరులున్నారు.

## డిపిఆర్ఓ కుటుంబ సభ్యులను పరామర్శించిన విశ్రాంత ఐఎఎస్ అధికారి



కల్లూరు, జూన్ 20, (ప్రభాతవార్త)

డిపిఆర్ఓ. శీలం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను విశ్రాంత ఐఎఎస్ అధికారి డాక్టర్ ఎంవి. రెడ్డి దంపతులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ. మాతృమూర్తి శీలం సర్వసతి ఆకస్మిక మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి ఓదార్చారు.

# ఆర్ఎస్ఎస్ మతోన్మాద రాజకీయాలతో పెనుప్రమాదం

*నేలకొండపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*

దేశంలో ఆర్ఎస్ఎస్ మాటున బిజేపి అనుసరిస్తున్న మతోన్మాద రాజకీయాలతో రాభోయే కాలంలో పెనుప్రమాదం దాగి ఉందని, దీన్ని సిపిఎం కార్యకర్తలు, లౌకిక ప్రజాస్వామ్య, అభ్యుదయవాదులు తిప్పికొట్టాలని సిపిఎం సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి పిలుపు నిచ్చారు. మంగళవారం మండ్రాజుపల్లి గ్రామం నందు గ్రామ సిపిఎంశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరుగనున్న సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమైనాయి. తొలుత గ్రామ ప్రధాన సెంటర్ నందు స్వర్గీయ నెల్లూరి వెంకటేశ్వరరావు స్థూపం వద్ద ఏర్పాటు చేసిన సిపిఎం జండాను పార్టీ సీనియర్ నాయకుడు రచ్చ నర్సింహారావు ఆవిష్కరించారు. అనంతరం, సిపిఎం మండల కార్యదర్శి కేవి రామిరెడ్డి ప్రిన్సిపాల్గా

వ్యవహరించిన శిక్షణా తరగతులలో సిపిఎం



సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి మాట్లాడుతూ 'ఆర్ఎస్ఎస్ రాజకీయాలు–ప్రమాదాలు' అనే అంశం పై ప్రసంగించారు. అనంతరం, 'సిపిఎం పార్టీ నిర్మాణం' అనే అంశం పై సిపిఎం జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు బండి రమేష్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త రాజకీయ సైద్ధాంతిక అవగాహన పెంచుకోవాలని ఆయన చెప్పారు. సమాజంలో దోపిడీకి గురవుతున్న కార్మికవర్గ ప్రజలకు అండగా నిలబడి నీతి, నిజాయతీ, నిబద్ధతతో ఉద్యమించడమే కమ్యునిస్టు రాజకీయమన్నారు. రానున్న కాలంలో సిపిఎం పార్టీ చేపట్టే కార్యక్రమంలో భాగంగా జనతా ప్రజాస్వామిక విప్లవం, సోషలిస్టు సమాజ నిర్మాణం కోసం అవసరమైన ఉద్యమంలో ప్రతి కార్యకర్త అంకిత భావంతో పని చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ శిక్షణా తరగతులలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల నాయకులు రచ్చ నర్సింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్ష్మీ, సిరికొండ ఉమామహేశ్వరీ, మారుతి కొండలరావు, పెద్దిరాజు నర్సయ్య, డేగల వెంకటేశ్వరరావు, శీలం అప్పారావు, ఎడ్ల తిరపతిరావు, భూక్య కృష్ణ, మందడపు మురళీకృష్ణ, ఇంటూరి అశోక్, రాసాల నవీన్, రాధాకృష్ణ, ఉన్నం వెంకటేశ్వర్లు, కొలికపొంగు వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





## మన ఊరు - మన బడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ



*ముదిగొండ, జూన్ 20, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు జరుపుకుంటున్న తెలంగాణా విద్యా దినోత్సవం, విద్యారంగంలో తెలంగాణా సాధించిన విజయాలపై సభలు కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్రాజు, ముదిగొండ మండలం పమ్మి, పెద్ద మండవ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలకు హాజరై ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించుకున్న అదనపు తరగతి గదులను, వంటశాల మౌళిక వసతులను పిల్లలకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. అనంతరం ప్రభుత్వం పిల్లలకు స్కూల్లో రాగిజావా అందిస్తున్న క్రమంలో మంగళవారం పిల్లలకు రాగిజావాను అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్రాజు మాట్లాడుతూ.... తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఎన్నో రంగాలలో తెలంగాణ మరీంత అభివృద్ధి చెందిందని, దానిలో భాగంగా విద్యారంగం మరీంత అభివృద్దికి పరుగులు పెడుతుందని, మన ఊరు – మన బడి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ ఏర్పడిందని విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు రాష్ట్ర ప్రభ/త్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, పోట్ల ప్రసాద్, లంకెల బ్రహ్మారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ తరగతిగదిని ప్రారంభించిన సర్పంచ్



*నేలకొండపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవంను పురస్కరించుకుని చెరువుమాధారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం మనఊరు–మనబడి పథకం క్రింద నిర్మించిన డిజిటల్ తరగతిగదిని చెరువుమాధారం గ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ షేక్.లాల్బీ, ప్రధానోపాధ్యాయురాలు రావెళ్ళ కరుణకుమారి, ఉపాధ్యాయులు, ఏఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



*వైరా,జూన్20,ప్రభాతవార్త:*

మార్పు స్వచ్ఛంద సంస్థ వైరా ఆధ్వరనయంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం మంగళవారం స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ జట్ల రంగారావు, సిపిఎం జిల్లా నాయకులు భూక్యా వీరభద్రం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పలు గ్రామాల నుంచి యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. ఇద్దరు మహిళలతో సహాయ మొతనతం 50 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జట్ల రంగారావు, భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రక్తదానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని, ప్రజలు విరివిగా రక్తదానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని అన్నారు. సామాజిక బాధ్యతతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కార్యదర్శి గుడిమెట్ల మోహన్రావు, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు తాటిపల్లి సుధీర్, ఆదూరి ప్రేమ్కుమార్, రేచర్ల వెంకటేష్, రోషన్బేగ్, షేక్ అష్రిఫ్, జివి.రామన్, జివి.రోషన్, జివి.రోహన్, మాదినేని నాగరాణి, కంచర్ల వీణాకుమారి, బుడిగి భవాని, తెల్లబోయిన రామకృష్ణ, సురశి నర్సింహారావు, ఖాసింబేగ్, గంగరాజు, నరేంద్ర, గణేష్, అర్జున్, బాలరాజు, గుత్తికొండ వినోద్, వాసు, పూజన్, శ్రావణ్, రిషి, ప్రశాంత్, రవిశంకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వేపలమాదారం గ్రామ అభివృద్ధికి రూ.10లక్షలు మై హోం విరాళం

*మేళ్ళచెరువు జూన్ 20 ప్రభాతవార్త*



మండలంలోని వేపలమాదారం గ్రామంలో మంగళవారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసంమై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ వారు రూ.10లక్షల విరాళం చెక్కును ప్లాంట్ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు చేతుల మీదుగా సర్పంచ్ సోమనబోయిన సునిత బాలరాజుకు చెక్కును అందజేశారు. మై హోం ఇండస్ట్రీయస్యజమానులకు, అధికారులకు, సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామపెద్దలు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.ఈ కార్య క్రమంలో ప్రజా ప్రతినిధులు అమరనాయిని కొండలరావు, షేక్ మస్తాన్ సాహెబ్, అబ్బాస్, పరిశ్రమ అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, అప్పలరాజు, సిద్దం వెంకటరత్నం, శ్రీహరితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా విద్యార్థుల ర్యాలీలు

*మేళ్ళచెరువు జూన్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా మంగళవారం తెలంగాణ విద్యాదినోత్సవం సందర్బంగా మండలంలోని అన్ని గ్రామాలలో విద్యార్థుల ర్యాలీలు కన్నుల పండువగా జరిగాయి. అన్ని పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులందరికీ శ్రద్దగా చదువులు చెప్పాలని, మధ్యాహ్న భోజనం నాణ్యవంతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవో భూక్య సైదానాయక్, ఎంపిడివో మహ్మద్ ఇసాక్హుస్సేన్, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### -ఖమ్మం ఐఎంఏ ప్రసిడెంట్ బాగం కిషన్రావు

*నేలకొండపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*



ఈ నెల 25వ తేదీ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కూసుమంచి మండలంలోని మల్లెపలి గ్రామంలోని బాగం రంగయ్య

మెమోరియల్ పాలీ క్లీనిక్ నందు ఖమ్మం ఐఎంఏ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా మల్టీస్పెషాల్టీ వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు ఖమ్మం ఐఎంఏ ప్రసిడెంట్ బాగం కిషన్రావు వెల్లడించారు. మంగళవారం నేలకొండపలి నందు స్థానిక విలేకరులతో బాగం కిషన్రావు మాట్లాడుతూ ఈ శిభిరంలో గుండె జబ్బుల విభాగం, మెదడు, వెన్నెముక, నరాల వ్యాధుల విభాగం, కిడ్నీ వ్యాధుల విభాగం, మోకాలు మార్పిడి, కీలు మార్పిడి విభాగం, సాధారణ వైద్య విభాగం, శస్త్ర చికిత్సా విభాగం, కాన్పులు, స్త్రీ సంభందిత వ్యాధుల విభాగం, పిల్లల వైద్య విభాగం, కంటి వైద్య విభాగం, చెవి, ముక్కు, గొంతు విభాగం, ఎముకలు, కీళ్ళు వైద్య విభాగంలకు సంభందించిన వైద్య నిపుణులు సేవలు అందిస్తారని ఆయన చెప్పారు. ఖమ్మం మమత జనరల్, సూపర్ స్పెషాల్టీ హస్పిటల్, హైదరాబాద్ యశోద హస్పిటల్ వారి సహకారంతో నిర్వహించనున్న ఈ ఉచిత వైద్య శిభిరంను ప్రజలు అందరూ

## ఘనంగా ఎంపి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

*నేరేడుచర్లటౌన్ జూన్ 20 ప్రభాతవార్త*

నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ ఎంపి ఉత్తమ్ రాజకీయాలలో, ప్రజాసేవకే జీవితం అంకితం చేస్తూ కష్టపడే కార్యకర్తలను తమ పిల్లలుగా గుర్తించి రాజకీయంగా ఉన్నతంగా అభివృద్ధి చేశాడని, నియోజకవర్గ అభివృద్ధికి మొదటి ప్రదాత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల రామ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ నూకల సుగుణ, పిఏసిఎస్ డైరెక్టర్ చిన్న రామ కృష్ణారెడ్డి, ఎండి.ముస్తాఫా, ఇంజమూరి శ్రీకాంత్, గురవయ్య, లింగయ్య, అజిత్రెడ్డి,రా మ్కుమార్, వెంకన్న, సతీష్, అంజయ్య, రోషన్, పున్నయ్య, కనకయ్య, బాబు,నయిమ్ తదితరులుపాల్గొన్నారు.

# మన ఊరు మన బడి ద్వారా సర్కార్ పాఠశాలలకు అధిక ప్రాధాన్యం

**-ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**-ప్రభుత్వ బడుల స్వరూపాన్ని మార్చడమే లక్ష్యం**

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండలంలోని అంజనాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ విద్యాదినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మన ఊరు మన కార్యక్రమంలో భాగంగా రూ.47.27లక్షల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు



మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిధులుగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా ఏపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా గ్రామాలలో, పాఠశాలలు, రూపురేఖలు మారిపోయాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడితో స్వరూపాన్ని మార్చడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు సీఎం కేసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత మౌళిక వసతుల కల్పనలో దేశంలోనే రాష్ట్రం ముందుంజలో ఉన్నదన్నారు. విద్యారంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సర్కారు స్కూళ్ళను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వెల్లడించారు. మన ఊరు మన బడి కింద అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల వసతులు కల్పించేంటందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన విభాగం నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.





